ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

27.6.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 27 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789



## నగరంలో ఆషాఢ బోనాల సందడి

**గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత**

ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది.

02



## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
బిఆర్ గవాయ్ వ్యాఖ్య

04

## సీమాంతర ఉగ్రవాదం సాధనంగా..

ఉగ్రవాద విధానాన్ని వాడుకుంటున్న కొన్ని దేశాలు
షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం
పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన
జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ



04

చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు.



04

## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం



# డ్రగ్స్ నివారణలో ఆదర్శంగా నిలుద్దాం

## మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి



యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి
డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీఎం పిలుపు

**హైదరాబాద్ :** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్

మిగతా 2 లో

### స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే
అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
డ్రగ్స్ వ్యవిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

02



## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత వేటు

ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

.. వివరాలు 4లో

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల
26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

.. వివరాలు 2లో



## వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

.. వివరాలు 2లో



## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

- కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జీపీఎస్ అమరిక
- వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ

02

## సీఎం రేవంత్‌రెడ్డి అవినీతి చక్రవర్తి



**పుస్తకం ప్రచురించి పంచుతాం**

కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు
తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ
ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి పంచుతామన్నారు.

03



## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం



03

29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా : కిషన్ రెడ్డి

# తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త

## రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల

## దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

**హైదరాబాద్,జూన్26 :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

## నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్ 26 :** డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే వైద్య ఆరోగ్య శాఖ లో 8వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ వంటి మరో 6వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. త్వరలోనే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపింది.

# తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

## కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జీపీఎస్ అమరిక

## వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నడానే హత్య

## వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ



**గద్వాల,జూన్26 :** భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నా డనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశామ ఎస్పీ తెలిపారు.

# డ్రగ్స్ నివారణలో ఆదర్శంగా నిలుద్దాం

మొదటి పేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై




మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం'అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం' అని అన్నారు.

# స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

## ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే

## అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి

## మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు

## డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,జూన్ 26 :** స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు.



# నగరంలో ఆషాడ బోనాల సందడి

## గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత

**హైదరాబాద్,జూన్ 26 :** ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.



# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

## చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా

## ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**ములుగు,జూన్ 26 :** తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# సీఎం రేవంత్‌రెడ్డి అవినీతి చక్రవర్తి

**పుస్తకం ప్రచురించి పంచుతాం**

**కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు**

**తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ**

**ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 26 :** సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం ? బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్ గా ఇచ్చారని అన్నారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లా ఉంటుందో గతంలోనే కేసీఆర్ చెప్పారని అన్నారు. పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో చర్చను ఎత్తివేసిందని మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్ కు కేంద్ర కేబినెట్ లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

# ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

**జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 26 :** ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బక్రీద్‌లో ఎన్ని గోవులను రక్షించారు

**డిజిపికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ**



**హైదరాబాద్, జూన్ 26 :** బక్రీద్ సందర్భంగా పోలీసులు ఎన్ని ఆవులను రక్షించారని డీజీపీకి బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ లేఖ రాశారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. జంతువుల రవాణా, వధకు ఎన్ని పశువైద్య ధృవీకరణ పత్రాలు జారీ చేశారు? రాష్ట్రవ్యాప్తంగా అక్రమ గోవధను ఆపడానికి ఎలాంటి దీర్ఘకాలిక చర్యలు అమలు చేయబడుతున్నాయి? అని అడిగారు. 'పెద్ద ఎత్తున అక్రమ గోవధ అనేది శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదు. ఇది మన సమాజం యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక నిర్మాణంపై ప్రత్యక్ష దాడి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో గోవులను రక్షించడానికి , గో రక్ష కమిటీలను స్థాపించడానికి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ దార్శనికతను గౌరవించాలని, సంవత్సరంలో 365 రోజులు గో సంరక్షణ చట్టాలను అమలు చేయడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని నేను మీ శాఖను కోరుతున్నాను.' అని డీజీపీకి రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రస్తావించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో తరుచూ వార్తల్లో నిలిచే గోషా మహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఇటీవల ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తెలంగాణలో కొత్త గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించిన రాజాసింగ్.. దీనిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రైవేట్ బస్సు బోల్తా

**మహబూబ్ నగర్,జూన్ 26 :** నాగర్ కర్నూల్ జిల్లాలో దోమలపెంట వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. భక్తులు హైదరాబాదు నుండి శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు.

# ఎంపికి భద్రత పెంపు

**హైదరాబాద్,జూన్ 26 :** ఇటీల బెదరింపు కాల్ రావడంతో మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు.

# అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

**పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ**

**హైదరాబాద్,జూన్ 26 :** హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్ట్రీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎప్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.



# నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

**29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా**

**నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి**

**నిజామాబాద్,జూన్ 26 :** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

# బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

**స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్**



**హైదరాబాద్,జూన్ 26 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ÷ఖజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు



## పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం

## జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

**న్యూఢిల్లీ,జూన్ 26 :** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# సీమాంతర ఉగ్రవాదం సాధనంగా..

### ఉగ్రవాద విధానాన్ని వాడుకుంటున్న కొన్ని దేశాలు

### షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

### పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన

### జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ



**బీజింగ్, జూన్ 26 :** చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేకపోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం జరిగింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు.పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ రక్షణమంత్రులు ఎదురుపడటం ఇదే తొలిసారి. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఆర్గనైజేషన్‌లో బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

### అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

**న్యూఢిల్లీ,జూన్ 26 :** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్–9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం–4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ–11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్‌ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్‌ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం–4 ఐఎస్‌ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్ ÷÷–లట్ ఆక్సియం–4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్‌ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్‌ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్‌ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం–4 బృందం ఐఎస్‌ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ–విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్‌ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

# నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ సాగర్ మాల

### కేంద్ర షిప్పింగ్ శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభం

**న్యూఢిల్లీ,జూన్ 26 :** భారతదేశపు మొట్టమొదటి నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ సాగర్ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ గురువారం ప్రారంభించారు. ఇది సముద్ర రంగంలో భారతదేశపు మొట్టమొదటి నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ. గతంలో సాగరమాల డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌గా ఉన్న ఈ సంస్థ ఇప్పుడు అమృత్ కాల్ విజన్ 2047కి అనుగుణంగా ముందుకు సాగుతోంది. ఇది దేశ సముద్ర మౌలిక సదుపాయాల కల్పన, వాటి అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తోంది. ఇదో మినీ రత్న కంపెనీ. కేటగిరీ–ఎలో ఉన్న ఈ సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌ను జూన్ 19న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅధికారికంగా నాన్–బ్యాంకింగ్ ÷నాన్షియల్ కంపెనీగా గుర్తించింది. మన ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తోన్న సముద్ర రంగాన్ని బలోపేతం చేయడానికి ఈ సంస్థ ఎంతగానో దోహదపడుతుంది. ఈ సంస్థ మేరీ టైం రంగంలో ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది. ఓడరేవులు, స్టార్టప్‌లు, ఇతర సంస్థలను శక్తివంతం చేసేందుకు కూడా ఈ సంస్థ ఆర్థిక సహకారం అందిస్తుంది. సముద్ర రంగంలో ఆర్థిక ఇబ్బందుల్ని తొలగించడంతో పాటు, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి ÷ూఓఈఅఒ ఆర్థికంగా ఎంతో సపోర్ట్ ఇస్తుంది. ఈ కార్పొరేషన్ ద్వారా పోర్ట్ అథారిటీలు, షిప్పింగ్ కంపెనీలు, ఓ÷ూఓఇలు, స్టార్టప్‌లు, మేరీ టైం ఇన్స్టిట్యూషన్స్ వంటి విభిన్న శ్రేణి సంస్థలకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక నిధులు సమకూరుస్తుంది.

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి

**రాయ్‌పూర్, జూన్ 26 :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో ఉన్నారన్న సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) నారాయణపుర్, కొండగావ్ ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్ ఫోర్స్) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒక ఇన్సాస్ రైఫిల్, ఆయుధంతో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# వాగులో కొట్టుకుపోయిన యువకుడు

**ఆదిలాబాద్,జూన్ 26 :** ఆదిలాబాద్ పట్టణ శివారు నిషాన్‌ఘాట్ సమీపంలోని వాగులో ఓ యువకుడు గల్లంతయ్యాడు. డాల్డా కాలనీకి చెందిన శేఖర్ చేపలు పట్టేందుకు వాగుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తూ అతడు వరద ప్రవాహంలో చిక్కుకుపోయాడు. ఇది గమనించిన కొంతమంది అతడిని కాపాడేందుకు ప్రయత్నించారు. ఓ వ్యక్తి వాగులోకి వెళ్లి అతడిని బయటకు తీసుకురావడానికి యత్నించినా ఫలితం లేకపోయింది. వరద ప్రవాహంలో శేఖర్ కొట్టుకుపోయాడు. బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

# పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

### దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది


### భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య



**ముంబై,జూన్ 26 :** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. 'చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

# 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

### ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం




**న్యూఢిల్లీ,జూన్ 26 :** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు

## ఇందిర క్యాంటీన్లుగా మారుస్తూ నిర్ణయం




**హైదరాబాద్,జూన్ 26 :** అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిర క్యాంటీన్లుగా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో కేవలం రూ.5 కే భోజనం పెడుతూ పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరు మార్చేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ కేంద్రాలకు ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. భోజన కేంద్రాలలో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం మాత్రమే పెడుతున్నారు. ఇక నుంచి ఇందిరా క్యాంటీన్లలో 5 రూపాయల భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ (టిఫిన్) అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా భోజన కేంద్రాలకు పర్మనెంట్ ప్లేస్, నిర్మాణాల పునరుద్ధరణ కు కమిటీ ఆమోదం తెలిపింది. ఇక నగరంలో ఉన్న టాయిలెట్లను పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అలాగే హైదరాబాద్ ను బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీలోని జంక్షన్స్ దగ్గ ఉన్న బెగ్గర్స్ ను గుర్తించి షెల్టర్ హోమ్స్ కు తరలిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. యాచకుల నుంచి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు . నగరంలో పబ్లిక్ ను యాచకులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యుసిడి) విభాగం గత రెండు మూడు రోజులుగా ఈ ఆపరేషన్ను ముమ్మరం చేసింది. ప్రధాన జంక్షన్లు, దేవాలయాలు, మసీదులు, జన సమూహ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, వైద్య పరీక్షలు చేసి జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్లకు తరలిస్తున్నారు. గత వారం రోజుల్లో 221 మంది బెగ్గర్స్ ను గుర్తించారు జీహెచ్ఎంసీ అధికారులు.. వీరిలో 173 మంది పురుషులు, 37 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారు. 19 మందిని షెల్టర్ హోమ్స్ కు తరలించారు. మిగతా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బషీర్ బాగ్, సెక్రెటిరియట్, నాంపల్లి, బేగంబజార్ తో పాటు ఇతర జంక్షన్స్ లో ఉన్న బెగ్గర్స్ ను తిరలించారు అధికారులు. బెగ్గర్స్ తో పాటు ఫుట్ పాత్ పై ఉండేవారిని తరలించే ప్రక్రియ రెగ్యులర్ గా కొనసాగుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ చెప్పారు. ఈ స్పెషల్ డ్రైవ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మరోమూడేళ్లు సిఎం రేవంత్‌రెడ్డే

### ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూన్ 26 :** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు

### హాట్‌టాపిక్‌గా యువతి వ్యవహారం



**హైదరాబాద్,జూన్ 26 :** శంకర్ పల్లి రైలు పట్టాలపై కారు తీసుకెళ్లిన లేడీ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తాను ఉంటున్న ప్లాట్ నుంచి కార్ తో సహా బయటికి వచ్చింది సోనీ. తన దగ్గరున్న కుక్కను నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలి వెళ్ళిపోయింది. సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీలో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. కార్ తో సహా ట్రైన్ కు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. అయితే ఇదంతా రీల్స్ కోసమని తొలుత భావించారు. వివరాల్లోకి వెళితే రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. నాగులపల్లి-శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలట్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. యువతి చేసిన పనితో సుమారు 2 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం శంకర్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టాలపై కారు నడిపిన యువతిని లక్నోకి చెందిన రవికా సోనీగా గుర్తించారు. రీల్స్ కోసమే ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తించినట్లు సమాచారం. ఇటీవల రవికా సోనీని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ క్రమంలో ఆమె మతిస్థిమితం కోల్పోయిందా? డ్రగ్స్ తీసుకుందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం యువతిని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఆదివాసీల హక్కులు బాధ్యత మంత్రి సీతక్కదే

### అణచివేత నుంచి వారిని కాపాడాలి

### మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన

**ములుగు,జూన్ 26 :** ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆదివాసీలు అడుగుతున్నది భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు, నిర్ణయాధికారంతో అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందరూ వారి హక్కుల అమలు కోసం అండగా ఉండాలని జగన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

### అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య

### పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు

**హైదరాబాద్,జూన్ 26 :** స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.



# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య!

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్ఓగా పూర్తి చేయాలని హైకోర్డు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మే-రకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా

బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

## డాక్టర్ ఆఫ్ ఫిలాసఫి అవార్డు సాధించిన ప్రత్యుష



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలం బతికేపెల్లి గ్రామానికి చెందిన బేతు ప్రత్యూష (రాజు కోమాకుల) తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల మెదక్ లో డిగ్రీ ఎకనామిక్స్ లెక్చరర్ గా పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ నుండి (ఆసరా పెన్షన్) అనే అంశం పై పరిశోధనా చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డ్ అర్హత సాధించారు.. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ఇంటిగ్రేటెడ్ పీజీ చదివిన ప్రత్యూష ఆ తర్వాత 2019 లో డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించి ఒక వైపు ఉద్యోగం చేస్తూనే తన పరిశోధనను పూర్తి చేసి పీహెచ్డీ అవార్డ్ కు అర్హత సాధించడం ఎంతో సంతోషకరమైన విషయం.తన పరిశోధన లో RBI చైర్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొఫెసర్ గా పదవీ విరమణ చేసిన సూపర్ వైజర్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్ సార్ సహకారం కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువలేనిది అని పేర్కొంది..

## యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ




**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం పైడిమడుగు గ్రామంలో గల జడ్పీ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. ఆనంద్ మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు డగ్స్ కి నో చెప్పండి.నేను హానికి గురయ్యే వారిని రక్షిస్తాను.వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని ఈ సందర్భంగా కోరారు. డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిరోధకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భూక్యా నరసింహ




**నేటి సాక్షి పాలేరు ,జూన్ 26 :** కూసుమంచి మండలం గైగోళ్ళ పల్లి గ్రామానికి చెందిన భూక్యా నరసింహ వరుసగా రెండవ సారి సీపీఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన సీపీఐ మండల 6వ మహాసభలను నిర్వహించారు . ఈ సభలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు ,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జమ్మల జితేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి దండి సురేష్ ,గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రామూర్తి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు..ఈ సభలోనే 30 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు ఏకాభిప్రాయంతో రెండవసారి సీపీఐ కూసుమంచి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సహాయ కార్యదర్శిగా జిల్లా లింగయ్య ,అల్లి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా భూక్యా నరసింహ మాట్లాడారు.. తనపై నమ్మకంతో రెండవసారి సీపీఐ మండల కార్యదర్శిగా పనిచేసే అవకాశం ఇచ్చిన పార్టీకి , నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. తనపై పార్టీకి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు గుండేపొంగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## రామ్మూర్తికి ట్రై స్కూటీని అందజేసిన తుంబూరు దయాకర్ రెడ్డి



**నేటి సాక్షి పాలేరు ,జూన్ 26 :** కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన అప్పగాని రామ్మూర్తికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు గురువారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ట్రై స్కూటీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, మాజీ సర్పంచులు గుగ్గిల మోహన్, చాట్ల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు రైతు మహాధర్నాతో రైతు భరోసా వేసిన ప్రభుత్వం



**నేటి సాక్షి జిన్నారం :** ధన్యవాదాలు తెలియజేసిన జిన్నారం మండలం రైతులు, నియోజకవర్గ బి ఆర్ స్ పార్టీ నాయకులు హరీష్ రావు ని కలసిన జిన్నారం మండలం రైతులు మరియు పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుంటే ఔటర్ రింగ్ రోడ్డును దిగ్బంధిస్తామని శనివారం జిన్నారం రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు,హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చి రైతుల ఖాతాలో రైతుభరోసా నిధులు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల రైతులు, నియోజకవర్గం ఇంచార్జి ఆధర్ష్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, సోమిరెడ్డి, రాములు యాదవ్, ఆంజనేయ యాదవ్,మాణిక్ యాదవ్, రాజేష్, ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 15వ వార్డు లోని పద్మావతి పార్క్ , పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి రోజూ చెత్త బండి వస్తోందా, త్రాగునీరు సకాలంలో వస్తున్నాయా అనే విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా మురుగునీటి కాలువల్లో చెత్తను తొలగించాలని అన్నారు. దోమలు ప్రబలకుండా మందులు పిచికారీ చేయించాలని అన్నారు. పద్మావతి పార్కులోనీ వాకింగ్ ట్రాక్ లో గుంతలను సరి చేసి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్నా క్యాంటీన్ ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి , డి.ఈ.లు మహేష్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయిలో బహుమతులు సాధించిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు




**నేటిసాక్షి, గన్నేరవరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** అంతర్జాతీయ డ్రగ్ డే సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనంలో గన్నేరువరం మండల కేంద్రం చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఏ.మానస, పత్తి. వైశాలి, బి. అక్షిత,9,10, తరగతి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గురువారం రోజున కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన బహుమతి ప్రధానం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మరియు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆలం గౌస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులకు డ్రగ్ వల్ల కలిగే అనర్థాల గురించి మరియు అవగాహన తెలిపే చిత్రాలు గీయడంతో విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రామయ్య, స్థానిక ఎస్సై నరేందర్ రెడ్డి,ఏఎస్ఐ లక్ష్మీనారాయణ విద్యార్థులను అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- **పేద ప్రజల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యమవుతుంది .**
- **అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం గద్వాల నియోజకవర్గం లో మల్దకల్ మండల కేంద్రము లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు. ఎమ్మెల్యే గారు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఎమ్మెల్యే కి జిల్లా కలెక్టర్ కి, గ్రామ మాజీ ఎంపీపీ, పి ఏ సి ఎస్ ఛైర్మన్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందించడం జరుగుతుంది.ఎన్నో ఏళ్ళుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది . ఇందులో మల్దకల్ మండలానికి 480 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చుకోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం నేను ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం జరిగింది. నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరి కొరకు అభివృద్ధి కొరకు గద్వాల నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని జరిగిందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగింది. ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లలో ఐదు లక్షల రూపాయల ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ద్వారా మంజూరైన వారు త్వరగా ఇంటి నిర్మాణము పనులను ప్రారంభించాలి మంజూరైన పత్రములోని ప్రతి ఒక్క విషయంలో తెలపడం జరుగుతుంది కాబట్టి 45 రోజులోపు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలి ప్రారంభించిన వారికి ప్రభుత్వం విడుదలవారీగా డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అదేవిధంగా రానివారికి కూడా ప్రభుత్వం త్వరలోనే రెండో విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ మాజీ ఎంపీపీలు రాజారెడ్డి విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,PACS ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, PACS వైస్ ఛైర్మన్ విష్ణు, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, సీతారాం రెడ్డి, సత్యం రెడ్డి, నాయకులు అజయ్, చక్రధర్ రెడ్డి, వెంకటన్న, తూం కృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, భారత్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, శివారెడ్డి, పురుషోత్తం రెడ్డి, వీరేష్ నాయక్, సవారన్న, ప్రతాప్, రాజు , నర్సింహులు, లక్ష్మన్న,మధు నాయకి, నరేందర్, నారాయణ, జీవన్ రెడ్డి, జయరాములు, రాముడు, రాధాకృష్ణారెడ్డి, ఎల్లప్ప ,పరశు రాముడు ప్రవీణ్, మహేష్, తిమ్మప్ప, రాంగోపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఖాతాలో చెత్త రికార్డు

## రెండో టెస్టులో పలు మార్పులతో బరిలోకి




ఇంగ్లాండ్ తో జరిగిన తొలి టెస్టులో ఓడిన భారత్.. ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐదుగురు బ్యాటర్లు సెంచరీలు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన తొలి జట్టుగా రికార్డులకెక్కింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్, రిషభ్ పంత్, రెండో ఇన్నింగ్స్ లో కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ వరుసగా సెంచరీలు చేసిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఇలా ఓ జట్టు ఓడిపోవడం 148 ఏళ్ల క్రికెట్ చరిత్రలో ఇదే తొలి సారి కావడం విశేషం. ఇక ఈ మ్యాచ్ లో భారత్ తరపున ఎన్నో లోపాలు కనిపించాయి. ముఖ్యంగా ఈజీగా గెలిచే ఉండే స్థితిలో కూడా, చేజేతులా ఓడి పోవడంపై భారత అభిమానులు మండి పడుతున్నారు. ముఖ్యంగా రెండు ఇన్నింగ్స్ లో మంచి స్థితిలో ఉండి, కొల్లాప్స్ కావడం టీమిండియా కొంప ముంచింది. మరోవైపు 370ం పరుగుల టార్గెట్ విధించినప్పటికీ ఇంగ్లాండ్ చేతిలో టీమిండియా రెండుసార్లు ఓడిపోవడంపై పెదవి విరుస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ లెవన్ సెలెక్షన్ బాగా లేదని విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా ప్లేయింగ్ లెవన్ లో సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ ఇద్దరికీ చోటు కల్పించడంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా మూడో నెంబర్లో అద్భుతంగా ఆడే కరుణ్ ను ఆరో స్థానంలో ఆడించడంపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఇక మూడో నెంబర్లో సాయి విఫలమయ్యాడు. ఇక పేస్ ఆల్ రౌండర్ గా శార్దూల్ ఠాకూర్ ను తీసుకుని, అతడిని సరిగా ఉపయోగించుకోలేక పోవడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా అతడితో ఎక్కువగా బౌలింగ్ వేయించక పోవడం, బ్యాటింగ్ లో తను విఫలం కావడం పలు ప్రశ్నలకు ఆస్కారం వ్యక్తం అవుతోంది. ఇవన్నీ టీమ్ మేనేజ్మెంట్ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన నితీశ్ రెడ్డిని కాదని శార్దూల్ ను ఏ బేసిస్‌పై ఎంపిక చేశారని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇక బౌలింగ్ లోనూ మార్పులు చేయాల్సి ఉంది. ఇక రెండో టెస్టులో పలు మార్పులతో భారత్ బరిలోకి దిగాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శార్దూల్ స్థానంలో నితీశ్, ప్రసిధ్ స్థానంలో అర్షదీప్ సింగ్ ను ఆడించాలని పేర్కొంటున్నారు. వీలైతే స్పెషలిస్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని కూడా సూచిస్తున్నారు. తొలి టెస్టు ఐదో రోజు స్పిన్ కు కాస్త అనుకూలించిన నేపథ్యంలో కుల్దీప్ ఉన్నట్లయితే కథ కాస్త వేరుగా ఉండేదని పేర్కొంటున్నారు. ఏదేమైనా కెప్టెన్ గా ఆడిన తొలి టెస్టులో శుభమాన్ గిల్ ఆకట్టుకున్నాడు. మిగతా మ్యాచ్ ల్లో సరైన ప్లేయింగ్ లెవన్ తో బరిలోకి దిగిన సత్ఫలితాలు పొందాలని అభిమానులు కోరుకుంటున్నారు.

### టీమిండియా ఓటమిపై మాటల యుద్ధం

భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్‌గా తొలిసారి వ్యవహరించిన శుభమన్ గిల్‌తో సహా నలుగురు భారత బ్యాటర్లు సెంచరీలు నమోదు చేశారు. ఒకే టెస్ట్‌లో భారత్ తరఫున ఐదు సెంచరీలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి. అయితే ఐదు సెంచరీలు నమోదు చేసిన జట్టు ఓడిపోవడం కూడా ఇదే తొలిసారి. దీనిపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ మధ్య సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగింది. మైఖేల్ వాన్, వసీం జాఫర్ మధ్య సోషల్ మీడియాలో తరచూ ఇలాంటి సరదా చర్చలు జరుగుతుంటాయి. ఒకరినొకరు ఆటపట్టించే అవకాశాన్ని వీరు ఎప్పుడూ వదులుకోరు. ఇంగ్లండ్ భారత్‌ను తొలి టెస్ట్‌లో ఓడించిన తర్వాత మైఖేల్ వాన్ కూడా అదే చేశాడు. మైఖేల్ వాన్ ఎక్స్ వేదికగా వసీం జాఫర్‌ను ట్యాగ్ చేస్తూ.. “ఈవెనింగ్ వసీం జాఫర్.. మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. 1-0” అని రాసుకొచ్చాడు. ఇంకేముంది.. వసీం జాఫర్ కూడా వెంటనే బదులిచ్చాడు. మాజీ భారత క్రికెటర్ వసీం జాఫర్ తన హాస్యపూరిత పోస్టులతో తరచుగా వార్తల్లో నిలుస్తుంటారు. వసీం జాఫర్ మైఖేల్ వాన్ భారత బ్యాటింగ్‌ను చూసి ఆశ్చర్యపోయినప్పటి ఒక ఫోటోను షేర్ చేశాడు. ఆ ఫోటోతో పాటు “ ఒక యువ భారత జట్టు మిమ్మల్ని ఈ విధంగా ఇబ్బంది పెట్టినందుకు సంతోషిస్తున్నాను. విజయాన్ని ఆస్వాదించు మైఖేల్.. మేము తిరిగి వస్తాం” అని రాసుకొచ్చాడు. అయినా మైఖేల్ వాన్ ఆగలేదు. దీనికి కూడా బదులిస్తూ “ఇప్పుడు 4-0 కూడా కావచ్చు వసీం” అని రాసుకొచ్చాడు. టీమిండియా తొలి టెస్టులో చివరిరోజు వరకు గట్టి పోటీ ఇచ్చింది. అయితే భారత్ ఓటమికి ప్రధాన కారణాలు చెత్త ఫీల్డింగ్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల వైఫల్యం, బౌలింగ్ లోపాలు, రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు కొట్టినా, వికెట్ కీపర్‌గా అతని నుంచి చాలా తప్పులు జరిగాయి. చివరి రోజు ఇంగ్లాండ్ కు విజయం కోసం 350 పరుగులు అవసరం కాగా.. వారు 5 వికెట్ల తేడాతో విజయం సాధించారు. ఓపెనర్ బెన్ డకెట్ 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. రెండో టెస్ట్ జులై 2న జరగనుంది.




# బుమ్రాతో మూడు మ్యాచ్‌లే ఆడిస్తాం

### కెప్టెన్‌గా గిల్‌కు సమయం ఇవ్వాలి

### టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో ఐదు వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిని చవిచూసింది. జట్టు ఓటమిపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక కామెంట్స్ చేశారు. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గిల్ కెప్టెన్సీ, బుమ్రా ఎన్ని మ్యాచ్?లు ఆడతాడు అన్న అంశాలపై ఆయన మాట్లాడారు. భారత టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తన కెప్టెన్సీ ఓటమితో మొదలైందన్నారు.మ్యాచ్ నాలుగో రోజు మధ్యలో భారత్ కట్టుదిట్టంగా ఆధిపత్యం చెలాయించినప్పటికీ, చివర్లో వికెట్లు పతనమవడం, ఆపై ఇంగ్లాండ్ చేసిన అద్భుత ఛేజింగ్ వల్ల గిల్ నాయకత్వంలోని టీమ్ ఓటమిని మూటగట్టుకుంది. దీనిపై నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి కీలక ఆటగాళ్ల టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత జట్టు పగ్గాలను గిల్ చేపట్టాడు. ఈ నేపథ్యంలో జట్టు ఓటమిపై గిల్?కు గంభీర్ మద్దతుగా నిలిచాడు. మ్యాచ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘ఇది కెప్టెన్?గా గిల్‌కు మొదటి టెస్ట్. సహజంగానే గిల్‌కు కొంత నర్వస్‌గా ఉండి ఉండొచ్చు. టెస్ట్ మ్యాచ్?లకు కెప్టెన్సీ చేయడం ఒక గొప్ప గౌరవం. గిల్ ప్రదర్శన అద్భుతం. ముఖ్యంగా మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన శతకంతో అతను తనేంటో నిరూపించుకు న్నాడు. ఇప్పుడే అతనిపై నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు. అతనిలో మంచి కెప్టెన్ కావడానికి కావాల్సిన అన్నీ ఉన్నాయి. కాబట్టి సమయం ఇవ్వాలి’ అని గంభీర్ అన్నారు. అంతేకాదు, టెస్ట్ కెప్టెన్సీ అప్పగించడం అంటే గిల్?ను లోతైన సముద్రంలోకి తోసినట్లే, అతను అది అధిగమించి ఒక నిజమైన ప్రొఫెషనల్‌గా బయటపడతాడన్న నమ్మకం నాకు ఉందని గంభీర్ అభిప్రాయపడ్డారు. ఇంగ్లాండ్?తో జరిగిన తొలి టెస్టులో ఆఖరి రోజు ఇంగ్లాండ్‌కి గెలిచేందుకు 22 పరుగులే కావాల్సిన సమయంలో రెండో న్యూ బాల్ వచ్చింది. ఆ సమయంలో అందరూ బుమ్రాకు బౌలింగ్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఇవ్వలేదు. దీంతో బూమ్రాకు బౌలింగ్ ఇస్తే పరిస్థితి మారిపోయేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఇదే విషయాన్ని విలేకరులు గంభీర్?ను అడగ్గా, మిగిలిన బౌలింగ్ యూనిట్‌పై కూడా పూర్తి నమ్మకముందని సమాధానమిచ్చారు. అయితే ప్రస్తుతం ఇంగ్లాండ్ టూర్?లో ఉన్న బౌలింగ్ యూనిట్ కు తక్కువ అనుభవం ఉందన్నారు.‘ఈ బౌలింగ్ టీమ్?లో ఒకరికి ఐదు టెస్టుల అనుభవం,మరొకరికి నాలుగు,ఇంకొకరికి రెండు,ఇంకొకరు ఇప్పటికీ అరంగేట్రం చేయలే దు. వాళ్లకు సమయం ఇవ్వాలి. ఇంతకుముందు మన బృందంలో 40 టెస్టులకుపైగా అనుభవం ఉన్న నలుగురు పేసర్లు ఉండేవారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాల్లో టెస్టు ఆడాలంటే అనుభవం చాలా అవసరం’అని గంభీర్ వివరించారు. ప్రతి టెస్ట్ తర్వాత వాళ్లను వెంటనే అంచనా వేస్తే మంచి బౌలింగ్ దళం ఎలా తయారవుతుంది? అని గంభీర్ ప్రశ్నించారు. ఇప్పుడున్న వాళ్లలో బుమ్రా, మొహమ్మద్ సిరాజ్‌లకు తప్ప మిగిలిన వారికి అంత అనుభవం లేదన్నారు. అనుభవం అయితే లేదు కానీ, వారి ఆటలో నాణ్యత ఉందన్నారు. ఈ టూర్ గురించి కాదు, దీర్ఘకాలికంగా సేవలందించే బౌలింగ్ లైనప్ తయారు చేయడమే మా లక్ష్యమని గంబీర్ స్పష్టం చేశారు.అలాగే, ఇంగ్లాండ్ తో జరిగే ఐదు మ్యాచ్ ల టెస్టు సిరీస్ లో జస్ప్రిత్ బుమ్రాను మూడు మ్యాచ్ లను మాత్రమే ఆడిస్తామని మేనేజ్మెంట్ గతంలో చెప్పింది. ఆ మాటకు తాము కట్టుబడి ఉన్నామని గంభీర్ స్పష్టం చేశారు. బుమ్రాకు వర్క్‌లోడ్ తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బుమ్రా లేకపోతే భారత్ గెలవలేదన్న వాదనను ఆయన తోసిపుచ్చారు.

# ఆరుగురు క్రీడాకారులకు యూపీలో ప్రభుత్వ ఉద్యోగాలు



ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రింకూ సింగ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తెచ్చిన మరో ఆరుగురు క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. భారత స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ గురించి తెలియని వారుండరు. ఇటీవల రింకూసింగ్‌కు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ఉద్యోగం లభించింది. అయితే ఈ గౌరవం పొందిన వారిలో రింకూ సింగ్ మాత్రమే కాకుండా మరో ఆరుగురు క్రీడాకారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలలో నియమించాలని నిర్ణయించింది. ఈ క్రీడాకారులందరూ అంతర్జాతీయ స్థాయిలో దేశం కోసం పతకాలు సాధించి దేశ గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు వారి కృషికి గుర్తింపుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారికి ప్రభుత్వం సేవలో స్థానం కల్పిస్తోంది. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఎంపిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7 మంది క్రీడాకారులను వారి కృషికి గుర్తింపుగా వివిధ విభాగాలలో నియమించాలని సిఫార్సు చేయబడింది. ఈ క్రీడాకారులందరి నియామకం ప్రత్యక్ష ఎంపిక ప్రక్రియ కింద జరిగింది, ఇది అంతర్జాతీయ పతక విజేత క్రీడాకారులకు మాత్రమే వర్తిస్తుంది. యూపీ సర్కారు క్రీడాకారులను నియమించినప్పటికీ సంబంధిత విభాగాల నిబంధనల ప్రకారం క్రీడాకారులు తదుపరి 7 సంవత్సరాలలోపు తమ విభాగానికి సంబంధించిన అన్ని అర్హతలను పూర్తి చేయాలి. తద్వారా వారికి ఉద్యోగంలో పదోన్నతి లభిస్తుంది. వారు అలా చేయలేకపోతే వారికి పదోన్నతి లభించదు. ప్రభుత్వం నియామక ప్రక్రియను ప్రారంభించింది. దీనిలో భాగంగా రింకూ సింగ్‌కు డాక్యుమెంట్ల కోసం ఒక లేఖ కూడా పంపబడింది.

# కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా

### కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్?షిప్ చేశా.. యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కీలక వ్యాఖ్యలు




యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కెరీర్ ఆరంభంలో అదిరే ఆటతీరుతో ప్రశంసలు అందుకున్నాడు. రాబోయే రోజుల్లో టీమ్‌ఇండియాలో కీలక ఆటగాడిగా మారడం పక్కా అని మాజీలు సైతం అభిప్రాయపడ్డారు. అయితే ఆ తర్వాత పేలవ ప్రదర్శన, ఫిట్‌నెస్ కోల్పోయిన పృథ్వీ ఇబ్బందుల్లో పడ్డాడు. వీటికితోడు క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించడంతో పృథ్వీ విమర్శల పాలయ్యాడు. ప్రస్తుతం కౌంటీ, దేశవాలీ మ్యాచ్‌ల్లో ఆడుతున్నప్పటికీ పృథ్వీకి టీమ్‌ఇండియాలో చోటు కష్టంగా మారింది. మరోవైపు ఐపీఎల్‌లోనూ అన్‌సోల్డ్‌గా మిగిలిపోవడం, అప్పుడప్పుడు కాంట్రవర్సీల్లో చిక్కుకోవడంతో అతడి కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిస్థితుల్లో పృథ్వీ తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. అలాగే కెరీర్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటపై దృష్టిపెట్టకపోవడానికి గల కారణాలను వెల్లడించాడు.‘కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా. క్రికెట్‌కు తక్కువ సమయం ఇస్తున్నానని అర్థమైంది. అయితే 2023 వరకు నేను రోజులో సగం సమయం మైదానంలోనే ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత కొన్ని చెడు విషయాలవైపు వెళ్లాను. కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్‌షిప్ చేశాను. అయికే కెరీర్?లో మనం సక్సెస్ అయినప్పుడు అనేక మంది స్నేహితులు మన దగ్గరకు వస్తారు. నాకూ అదే పరిస్థితి ఎదురై, లైన్ తప్పాను. దీంతో అంతకుముందు రోజులో 8 గంటలు గ్రౌండ్‌లో ఉండే నేను, కొత్త పరిచయాల తర్వాత ?4 గంటలే గడిపాను”అలాగే నాకు ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ కూడా ఉన్నాయి. మా తాతయ్య చనిపోయారు. ఆయనంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన మరణంతో కుంగిపోయాను. ఆ తర్వాత చాలా జరిగాయి. అవన్నీ మీతో షేర్ చేసుకోలేను. నా తప్పిదాలను నేను అంగీకరించా. ఆ పరిస్థితుల్లో మా నాన్న నాకు మద్దతుగా నిలిచారు. కష్ట సమయాల్లో నాకు ధైర్యాన్ని ఇచ్చారు’ అని పృథ్వీ షా వివరించాడు.

# సూర్యకుమార్ యాదవ్ సర్జరీ సక్సెస్

### బంగ్లాదేశ్ టూర్‌కు దూరం కానున్న సూర్యకుమార్



టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌కు సర్జరీ పూర్తయింది. జర్మనీలో సూర్యకు స్పోర్ట్స్ హెర్నియాకు విజయవంతంగా సర్జరీ చేశారు డాక్టర్లు. దీని గురించి సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియాలో ఆపరేషన్ తర్వాత ఒక ఫోటోను షేర్ చేస్తూ అప్‌డేట్ ఇచ్చాడు. 34 ఏళ్ల సూర్యకుమార్ యాదవ్ భారత క్రికెట్ జట్టుకు టీ20 కెప్టెన్‌గా సేవలు అందిస్తున్నాడు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ సూర్యకు టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించింది. సూర్యకుమార్ యాదవ్ తన సోషల్ మీడియా అకౌంట్లో ఓ ఫోటోను షేర్ చేస్తూ, “లైఫ్ అప్‌డేట్, పొత్తికడుపు కుడి దిగువ భాగంలో స్పోర్ట్స్ హెర్నియాకు సర్జరీ పూర్తయింది. సర్జరీ సక్సెస్. ఇప్పుడు నేను కోలుకుంటున్నానని చెబుతున్నందుకు సంతోషంగా ఉంది. క్రికెట్ స్టేడియంలోకి సాధ్యమైనంత త్వరగా తిరిగి రావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను” అని రాసుకొచ్చాడు. భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు పూర్తయింది. దీని తర్వాత టీమిండియా ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుంది, ఆ తర్వాత టీ20 సిరీస్ ఆడుతుంది. మొదటి టీ20 ఆగస్టు 26న, చివరి మ్యాచ్ ఆగస్టు 31న షెడ్యూల్ చేశారు. సూర్య కుమార్ యాదవ్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం కనిపించడం లేదు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ తర్వాత కోలుకోవడానికి 6 నుంచి 12 వారాల వరకు సమయం పడుతుంది. పూర్తి ఆరోగ్యంతో సూర్య మళ్లీ బ్యాట్ పట్టాలంటే మూడు నెలలు టైం పట్టేలా ఉంది. టీ20లో తరువాత మేజర్ ఈవెంట్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనుంది. భారత్, శ్రీలంకలో హైబ్రిడ్ మోడల్‌లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి- మార్చిలో నిర్వహించనుంది. ఇందులో మొత్తం 20 జట్లు తలపడతాయి. ఈ పొట్టి ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. టీమిండియాకు లేటు వయసులో ఎంట్రీ ఇచ్చాడు. 30 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సూర్యకుమార్ యాదవ్ 1 టెస్ట్, 37 వన్డేలు, 83 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలు, టీ20లలో అతను 773 రన్స్, 2598 పరుగులు చేశాడు. వన్డేలలో సూర్య 4 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ లేని సూర్య టీ20ల విషయానికి వస్తే ఈ ఫార్మాట్‌లో 4 సెంచరీలు బాదేశాడు. 21 టీ20 అర్ధ శతకాలు సాధించాడు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్‌కు ముందు సూర్య ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ముంబై క్వాలిఫయర్స్ వెళ్లడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్య 16 ఇన్నింగ్స్‌లలో 717 పరుగులు చేయగా, ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2012లో %ఖూా% అరంగేట్రం చేసిన సూర్య 4 సంవత్సరాల పాటు కేకేఆర్ జట్టుకు ఆడాడు. 2018లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడి పరుగుల వరద పారించాడు. టీమిండియా తలుపు తట్టి టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...




## శరరవేగంగా పెద్ది షూటింగ్

### త్వరలో జాయిన్ కానున్న జాన్వీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్‌ను చకచకా చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయ-ంబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి ఢిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యూల్ ప్లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.





## ఎన్టీఆర్, హృతిక్ కాంబో

### వార్-2 కౌంట్ డౌన్ స్టార్ట్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అడ్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది. సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు. 'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయన్ని ఫొటోగ్రాఫర్లు క్లిక్ మనిపించారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.



## సరైన భాగస్వామి కోసం..

### ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ

నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. 'వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?' అని ప్రశ్నించగా.. 'ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు' అని ఆమె బదులిచ్చారు. 'ఆప్ జైసా కోయి' సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. 'ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం అంగీకరించరు' అని బదులిచ్చారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది. హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.

## కన్నప్ప టీమ్‌కు మనోజ్ విషెస్

భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీగా విడుదలవుతున్న 'కన్నప్ప' చిత్ర బృందానికి సినీ నటుడు మంచు మనోజ్ శుభాకాంక్షలు చెప్పారు. సినిమా భారీ విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా కోసం నాన్న, ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు ఎంతో శ్రమను, ప్రేమను పెట్టింది. ఇది బ్లాక్ బస్టర్ హిట్ కావాలని ప్రార్థిస్తున్నా. మా లిటిల్ ఛాంప్స్ అరి, వివి, అవ్రామ్ అందమైన జ్ఞాపకాలను బిగ్ స్క్రీన్‌పై చూడాలని ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా. తనికెళ్ల భరణిగారి జీవితకాల కల జీవం పోసుకుని, శుక్రవారం విడుదలకానుండటం సంతోషంగా ఉంది. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మంచు మనోజ్ పెట్టిన పోస్టులో ఎక్కడా కూడా తన సోదరుడు, 'కన్నప్ప' కథానాయకుడు మంచు విష్ణు పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం.



## నేడు ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

### అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు. ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తననెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్‌సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్ పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బడ్జెట్‌తో మోహన్‌బాబు దీన్ని నిర్మించారు. ఇందులో ఆయన మహదేవశాస్త్రిగా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. 182 నిమిషాలు అంటే 3 గంటల 2 నిమిషాలు రన్‌టైమ్‌తో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.





Printed, Published and Owned by K. SUDHAKAR, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...

9 శుక్రవారం 27 జూన్ 2025


# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

## ప్రభుత్వ విద్య సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి-(పిడిఎస్ యు) డిమాండ్

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 26 :** ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ విద్య సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలనీ( పిడిఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) గోవిందరాజు గారికి (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యసంస్థలు ప్రారంభమవుతున్న ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఉచ్చలవిడిగా ఫీజులు పరిమిత లేకుండా ఫీజులు పెంచుతున్న పరిస్థితి ఉన్నది. ఒక అడ్మిషన్ ఫీజే క్లాస్ కు సంబంధం లేకుండా 1000 వసూలు చేస్తున్న పరిస్థితుల ఉన్నది. బుక్స్ అన్ని యూనిఫార్మ్స్ , టై బెల్టు షూస్ అన్ని స్కూల్ లేదా స్కూల్ ముందు షాప్ ఓపెన్ చేసి వాళ్లే పరిమితి లేకుండా రేట్ల పెంచి అమ్ముకుంటున్న పరిస్థితి ఉన్నది. ప్రతి సంవత్సరం 3000 నుంచి 5000 దాకా ఫీజులు పెంచుతున్న పరిస్థితి ఉన్నది. దీనిపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఎందుకు లేదు ప్రైవేట్ ,కార్పొరేట్ వ్యవస్థకు విద్యాశాఖ అధికారులు ఎందుకు వతస్తు పలుకుతున్నారు. మీ పరవేక్షణ లేకపోవడం వల్ల విచ్చలవిడిగా ఫీజులు పెంచేసి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగే విధంగా ప్రైవేట్,కార్పొరేట్ వ్యవస్థ తయారయిందని ఉ




న్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసిన పరిస్థితి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేస్తామని మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల, సిబ్బంది వివరాలతో కూడిన నోటీస్ బోర్డు ప్రతి స్కూల్ లో ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా నడుపుతున్న కార్పొరేటు,ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు సకలములో పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ అందించాలి .ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు ప్రైవేట్ విద్యా సంస్థలకు తరలిస్తున్నారనే ప్రచారం జోరుగా నడుస్తున్నది.దీనిపై అధికారుల స్పందన ఎందుకు లేదు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేటు ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రభుత్వ విద్యసంస్థలలో మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి.జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలో ప్రవేట్, కార్పొరేట్,ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రతినిత్యం పరవేక్షణ ఉండాలని( పిడిఎస్ యు) విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రంను (పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) గోవిందరాజు గారికి.ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , నాయకులు వైశాలి , కృష్ణ ,నవ్య శ్రీ , శిరీష , దత్తు , దాసు, సంతోష్ , సంజయ్ , ప్రశాంత్ తదిదారులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి-మంత్రి కోమటిరెడ్డి

## జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దాం : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నేటిసాక్షి, నల్లగొండ :** భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో, జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్ జి






కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని, ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు. త్వరలోనే సిఎం తో దీనిని ప్రారంభిస్తామని, డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని, విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని, 20 ఏండ్ల వరకు చదువు, స్పోర్ట్స్, యోగ పై దృష్టిపెట్టాలని కోరారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని, చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్ లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని, డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఏం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా, మంత్రిగా సహకారం అందిస్తామన్నారు. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉండాలని, హైద్రాబాద్ లో డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకొంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని,డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగ స్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని, డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపు నిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనలోఅందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డి డబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి. డిఈఓ భిక్షపతి, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి



## సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని కప్పాటి పాండురంగా రెడ్డి, మదన్ పాల్ రెడ్డి

**నేటిసాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరంనియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచన మేరకు పోరడ్ల గ్రామ కమిటీని కస్టర్ కన్వీనర్ కంబాలపల్లి మదన్ పాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కస్టర్ సభ్యులు ప్రకటించిన అనంతరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. కన్వీనర్ మదన్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 17 మాసాలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, తదితర పథకాలను అమలు చేస్తున్నది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నా.. జరుగుతున్నా. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య అరోపనలను తిప్పికొట్టాడంలో, బిఅర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో జరిగిన దోపిడీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన తీరని అన్యాయాన్ని, ఆర్థిక,సంక్షోభాన్ని వివరించడం లో, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి పట్ల ప్రజలకు విడమర్చి చెప్పడం లో విపలంకాకుండా సంస్థా గతంగా నాయకులకు అవగాహన కలిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు సంసిద్ధం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ సభ్యులు, బూసమోని యాదయ్య,బండ వేణుగోపాల్, బొక్క సంజీవరెడ్డి, పాండు, ప్రభాకర్, పస్పలత తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ప్రమాదంగా మారిన ప్లెక్సీలు




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా: కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణిచౌకి వరకు వాహనదారులకు ప్రమాదకరంగా ఉన్నాయి ప్లెక్సీలు. బైక్ లపై వెళ్లే ప్రయాణికులకు మరియు స్కూల్ బస్ విద్యార్థులకు వాహనదారులకు ప్లెక్సీలు ఇబ్బందికరంగా ఉన్నాయని, బైక్ పై వెళ్లేటప్పుడు పొరపాటున తగలరాని చోట కండ్లకు తగలడం, దుస్తులకు తగలడం, ఇటువంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే అట్టి ప్లెక్సీలను తొలగించాలని పట్టణ ప్రజలు వాహనదారులు సోషల్ మీడియాకు తెలిపారు.వార్త సేకరణ నేటి సాక్షి రిపోర్టర్ రమేష్ జోగులాంబ గద్వాల్ జిల్లా

## సిపిఐ 12 మండల మహాసభను జయప్రదం చేయండి

### పి దేవేంద్ర గౌడ్ సిపిఐ మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఎస్ వి జె కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, కందుకూరు మండల కార్యదర్శి కే రాజు తదితరులు హాజరవుతున్నారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు కావున ఈ మహాసభలలో ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

## యువత మత్తుపదార్థాలకి బానిస కాకుండా చదువు పట్ల శ్రద్ధ వహించాలి

### వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువు భవిష్యత్తుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అదేశానుసారం యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా, మాదక ద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా గురువారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల పరిధిలో గల అన్ని పాఠశాలల విద్యార్థులతో కలిసి వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్ గారు మరియు ఎంపిడిఓ అలివేలు మంగమ్మ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై ప్రతిజ్ఞ చేసి, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకి బానిస కాకుండా, చదువు, భవిష్యత్ పట్ల శ్రద్ద వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ పై సెమినార్ ఆహ్వానం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం "భారతదేశంలో అత్యవసర పరిస్థితుల పై ప్రభావం - చరిత్ర, పాఠాలు, మరియు భవిష్యత్ దృక్కోణం" అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్‌ను బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న తేదీ: 27/6/2025 సమయం: మద్యానం 4.00 గంటలకుస్థలం: ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ తొండుపల్లి ముఖ్య వక్తలు :1. భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి 2. పొంగులేటి సుధాకర్ రెడ్డి బీజేపీ కర్ణాటక తమిళనాడు ఇంచార్జ్ 3. ఆకుల విజయ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి పాల్గొంటున్నారు. కావున ఈసదస్సులో అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. బీజేపీ రంగారెడ్డి జిల్లా అద్యక్షులు పంతంగిరాజ్ భూపాల్ గౌడ్ టీ.యాదిష్ మండల్ భారతీయ జనతా పార్టీ బిజెపి అధ్యక్షులు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
27 జూన్ 2025
10

# డ్రగ్స్ రహిత సమాజాన్నినిర్మిద్దాం-ఎస్ఐ వెంకటేశ్వర్లు




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 26:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములపల్లి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీ ప్రదర్శన మరియు మానవహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్సై డి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లాపోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ వ్యతిరేక డ్రగ్స్ డేను మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ,మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత నేటి సమాజ యువతను పట్టిపీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ భూతం దీని కో రల్లో చిక్కుకొని యువత భాహ్య ప్రపంచం చూడలేక తమ భావి జీవితాన్ని వ్యర్థం చేసుకొని సంఘ విద్రోహ శక్తులుగా మారి దేశం భవితవ్యం కోల్పోవడానికి కారణం అవుతున్నారని వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నియంత్రణపై అవగాహ ర్యాలీలో పాల్గొని. ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వినియోగం నేరుగా ట్రాఫిక్ మరణాలు,హింస, ఆత్మహత్య ,విద్య వైఫల్యం, నేర ప్రవృత్తి మొదలగు వాటికీ కారణం అవుతుందని తెలిపారు. గంజాయి, గుట్కా ఇతర మాదకద్రవ్యాల వినియోగం వలన ఆరోగ్యానికి కలిగేనష్టాల గురించి భవిష్యత్తులో వారి జీవితాలు పాడవుతాయనే అంశంపై విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. మాదకద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడితే చట్టరీత్యా విధించే శిక్షల గురించి తెలియజేశారు. మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యాలు వారి ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ డ్రగ్స్ వినియోగానికి సంబంధించినటువంటి సమాచారం పోలీసు ల దృష్టికి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీన సుజాత ఉపాధ్యాయ బృందం, వైస్ ప్రిన్సిపల్ పి. ప్రసాద్ ,పి. అంజయ్య, సుంకర బ్రహ్మం,కిరణ్,జానకిరాములు, మల్లేశా, కమల్ హాసన్, అనీల్ పోలీస్ శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్ అంబటి ప్రభాకర్ రెడ్డి. బి. శిరీష ,శ్రీనివాస్, తస్లీమా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామం లో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు దాసరి సతీష్,సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ హాజరై. మాట్లాడుతూ..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07న గ్రామ గ్రామాన జండా గద్దలు నిర్మించాలిని కోరారు. అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశంలో సామాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, దుమల రాజేష్,మల్యాల పెద్దిరాజాం,కలల లచ్చం,నక్క వంశీ,ఒడ్డెమ్ శ్రవణ్, దగుల యోగేందర్,నక్క విష్ణు,నక్క అభి, చందు, రిషి,తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా నిధుల జమపై సీఎం రేవంత్‌కు పాలాభిషేకం

## మహేశ్వరం కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం చిన్న తుప్పర గ్రామంలో.. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మహేశ్వరం మండలంలోని చిన్న తుప్పర గ్రామంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంతో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో .నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆదిల్ ,రమేష్, రవికుమార్, సతీష్, హరికృష్ణ,



రాజు, అశోక్, రాఘవేందర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రైలు పట్టాలపై యువతి హల్‌చల్- నిలిచిన రైళ్లు

## మద్యం సేవించడం లేదా డ్రగ్స్ లేదా తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా?

**నేటి సాక్షి ప్రతినిధి, చేవెళ్ల(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నిలిపిన యువతి హల్‌చల్ చేసింది. గమనించిన నాగులపల్లి గ్రామస్థులు.. యువతి నడుపుతున్న కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కారును రైలు పట్టాలపై వేగంగా నడుపుతూ ఆమె ముందుకు వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో ప్రయాణించే రైల్వే పైలెట్లకు సమాచారం అందించారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లను నిలిపివేయగా.. కొన్ని గంటలపాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైలులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు సదరు మహిళపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని.. రైలు పట్టాలపై కారు నిలిపిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. కానీ ఇటీవల ఆమెను విధుల నుంచి



తొలగించారని పేర్కొన్నారు. నాగులపల్లి- శంకర్‌పల్లి మధ్య సుమారు ఏడు కిలోమీటర్ల మేర రైలు పట్టాలపై ఆమె కారు నడిపిందన్నారు. అయితే ఆమె మద్యం సేవించడం లేదా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా? లేకుంటే మరేమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందుకోసం ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే రీల్స్ కోసమే ఆమె ఈ నిర్వాకానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె చేసిన ఈ పని కారణంగా.. రెండు గంటలపాటు రైళ్లు ఆ మార్గంలో ఆగిపోయాయని పోలీసులు చెప్పారు..

# హెచ్చరిక బోర్డు అమర్చిన రెవెన్యూ అధికారులు



**నేటి సాక్షి,రామడుగు (పురాణం సంపత్) :** రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 407/2 లోని 1-31 గుంటల సీలింగ్ భూమిలో గురువారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును అమర్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇట్టి సీలింగ్ భూమిలో ఎటువంటి క్రయావిక్రయాలు, కట్టడాలు జరిపినచో చట్టరిత్య చర్యలు తీసుకోబడునని తెలిపారు. అలాగే గత కొద్ది నెలల నుండి ఇట్టి భూమిపై కొందరు అక్రమ క్రయవిక్రయాలు జరుపుతున్నారని గతంలో గ్రామస్తులు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# పచ్చిరొట్టే పైరును పరిశీలించిన ఏఓ వాణి



**నేటి సాక్షి పాలేరు , జూన్ 26 :** కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలోనీ పచ్చి రొట్టె పైరు అయిన జీలుగను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. సుమారు 40 రోజుల దశలో జీలుగును భూమిలో కలియ దున్నడంవల్ల భూమికి కావలసిన సేంద్రియ పదార్థం , నత్రజని వంటి ముఖ్య పోషకాలు అందుతాయని తెలియజేశారు. పచ్చిరొట్ట పైరులు వేసిన భూమిలో నత్రజనిని తక్కువ మోతాదులో వినియోగించాలని సూచించారు. అనంతరం నత్రజని ఎరువులు అయినటువంటి యూరియాను అధికమవుతాదులో వాడటం వల్ల భూమిలో సారం తగ్గి చీడపీడల ఉధృతి అధికంగా ఉంటుందని, యూరియాను సిఫారసు చేసిన మోతాదు మేరకు వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టుసింగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ, రైతులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థికి జాతీయస్థాయి ఫుట్ బాల్ లో ప్రథమ బహుమతి



**నేటి సాక్షి మిర్యాలగూడ జూన్ 26:** మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలల కళాశాల విద్యార్థి రవితేజకు జాతీయస్థాయిలో అస్సాం రాష్ట్రంలోని నాగోల్ సిటీలో జరిగిన ఫుట్బాల్ క్రీడలో ప్రథమ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ జాను నాయక్ తెలిపారు చింతల చెరువు తండా మల్లేపల్లి మండలం కు చెందిన రవి తేజ అస్సాం రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి ఫుట్బాల్ వీర్లో పాల్గొని ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా హైదరాబాద్ మాసబ్ ట్యాంకు సొసైటీ ఆధ్వర్యంలో సెక్రటరీ సీతామహాలక్ష్మి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో రాజరత్నం అజయ్ కుమార్,కోచ్ దాస్ తదితరులు పాల్గొన్నారు

# పత్తిలో ట్రాప్ పంటల ప్రాముఖ్యత



**నేటి సాక్షీ, చెన్నూర్ రూరల్:** చెన్నూరు మండలంలోని చెల్లయిపేట గ్రామం లో రైతు సోదరులకు పత్తిలో ట్రాప్ పంటల ప్రాముఖ్యత గురించి క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి వనదేవి విపులంగా వివరించారు. బెండ మరియు బంతి విత్తనాలని పత్తి లో అక్కడక్కడ విత్తడం వలన పత్తిలో వచ్చే రసం పీల్చే పురుగులు మరియు పచ్చ పురుగు, లద్దే పురుగులకి ఈ రెండు పంటలు అనగా బెండ మరియు బంతి ట్రాప్ క్రాప్ లాగా పని చేస్తాయి. అనగా పత్తి ని ఆశించి నష్ట పరిచే బదులు మొదటగా బెండ, బంతి చెట్ల కే ఆశించి వాటి మీదనే ఉండి మన ప్రధాన పంట అయినా పత్తికి రాకుండా ఉంటుంది. ఈ విధంగా చేస్తే మనం చేసే రసాయన మందుల పిచికారీ కూడా తగ్గించి నేల, వాతావరణ కాలుష్యాలని కొంత వరకు తగ్గించవచ్చు మరియు రైతులకి పురుగు మందులపై పెట్టె ఖర్చు కూడా తగ్గుతుంది సూచనలు చెప్పారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...
11
శుక్రవారం
27 జూన్ 2025

# డ్రగ్స్ ను నిర్మూలిద్దాం-మంచి భవిష్యత్ నిర్మించుకుందాం

**ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సమాజంలో డ్రగ్స్ ను నిర్మూలించుకొని మంచి భవిష్యత్ ను నిర్మించుకుందామని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణంలోని కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అబ్కారీ శాఖ, కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి, యాంటి డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ఎమ్. శివకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా "ప్రివెన్షన్ ఈస్ బెటర్ దెన్ క్యూర్" అంటూ అందరూ డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని శివకృష్ణ అన్నారు. అనంతరం ఎస్సై రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఎవరైనా డ్రగ్స్ అమ్మడం కానీ, కొనడం గమనిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్ కమిటీ




కన్వీనర్ డాక్టర్ జి. నరేష్ ఐక్యూ-ఎసి కోఆర్డినేటర్ పి నాగరాజు, ఎస్సై లు లావణ్య పర్వీన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ సి సి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి మహబూబాబాద్ నర్సింహులపేట భూక్యా రవినాయక్ జూన్ 26 :** మండలంలోని మోడల్ స్కూల్ లో గురువారం ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అదేశాల మేరకు విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నరసింహులపేట ఎస్సై సురేష్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అంతేకాకుండా డ్రాయింగ్ కాంపిటీష న్లో విజయతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భం గా ఎస్సై సురేష్ మాట్లాడు తూ యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యం తో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితు ల్లో అగైత్యాలకు పాల్పడు తున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అందరి భాగస్వామ్యం తోనే డ్రగ్స్ పూర్తిస్థాయిలో నిర్మూలన

- **జగిత్యాల జిల్లా కేంద్రం లో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ**
- **డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన ర్యాలీని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టడియం వరకు నిర్వహించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు.



**డ్రగ్స్ కి యువత బానిస కావొద్దు : ఎస్పీ**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యు-ువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు.

**మత్తు పదార్థాలకు బానిసై యువత పెడదారి : కలెక్టర్**

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న చాలావరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారన్నారు. యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని..చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్ల ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు.

**మాదకద్రవ్యాల అంతానికి యువతే ముందుకు రావాలి : ఎమ్మెల్యే**

తర్వాత స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు

**తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి: బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్**

**నేటి సాక్షి,వేమనపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే పాఠశాలలో విద్యార్థులు దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం బ్లీచింగ్ చల్లలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం వేమనపల్లి మండలం లో నీల్వాయి, గొర్లపల్లి, వేమనపల్లి పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదిలో విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులపై ఆర తీశారు.అలాగే మధ్యాహ్నం భోజనం వసతి సౌకర్యాలను పరిశీలించారు. అన్నం సరిగా ఉండకపోవడం, అలాగే సరిపడా బాత్రూములు, టాయిలెట్స్, నీల్వాయి హై స్కూల్ లో 177 మందికి సరిపడ బాత్రూం లేకపోవడం, త్రాగడానికి ఫిల్టర్ వాటర్ కూడా లేకపోవడం వల్ల పక్కనున్న టెంపుల్ కి వెళ్లి తాగడం బాధాకరం అని అన్నారు.అలాగే వర్షాభావ నేపథ్యంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భోజన సౌకర్యాన్ని వేడివేడిగా అందించేలా చూడాలన్నారు.



తరగతి గదిలో విద్యార్థులు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడటం జరుగుతుందని పాఠశాల పరిసరాలలో బ్లీచింగ్ క్లోరినేషన్ చేయాలని సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయ వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా ఉండడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ములకలపేట మాజీ సర్పంచ్ బెడ్డల రాజాలింగు,కుబిడే మధుకర్,పవన్ బిఆర్ఎస్వి నాయకులు చెన్నూరి ప్రసాద్,ఎండి సమీర్,శ్రీకాంత్,రవి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



**నేటి సాక్షి,వేమనపల్లి :** గంజాయి,డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎస్ఐ శ్యామ్ పటేల్ అన్నారు.నీల్వాయి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులచే డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అలవాటుతో జీవితం నాశనం అవుతుందన్నారు. ఎవరైనా గంజాయి,డ్రగ్స్ విక్రయించిన సేవించిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో నీల్వాయి ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కి వ్యతిరేకంగా ర్యాలీ




**నేటి సాక్షి, వెల్గటూర్ :** తేదీ 26-06-2025 రోజున జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మాడల్ స్కూల్ కుమ్మరిపల్లి విద్యార్థులతో కలసి స్కూల్ నుండి వెల్గటూర్ అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది ,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాం నరసింహ రెడ్డి పాల్గొన్నారు, విద్యార్థులతో కలసి అవగాహన కలిపించే ప్లకార్డ్స్ ప్రదర్శించినారు. తర్వాత సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ లాంటి వాటి పై అవగాహన కల్పించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, ప్రొహిబిషనరి సబ్ ఇన్స్పెక్టర్ సతీశ్, వెల్గటూర్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిలు ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## చినుకు పడితే చిత్తడే



**నేటి సాక్షి గన్నేరువరం బుర్ర అంజయ్య గౌడ్ :** గన్నేరువరం మండల కేంద్రంలో వర్షం కురిస్తే రహదారులు గుంతలు గుంతలు గా ఏర్పడుతున్నాయి. అసలే వర్షాకాలం ప్రారంభమైంది చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ప్రయాణికులకు బాటసారిలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి గుంతలను మట్టితో పూడ్చివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 26 :** ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీదేవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన యువత,విద్యార్థులు తమ విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారని కావున ఈ విషయంలో ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కళాశాల ఆంటి డ్రగ్ కమిటి కోఆర్డినేటర్ ఇ.శారద మాట్లాడుతూ మాదక ద్రవ్యాల విషయంలో ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఈ దురలవాటును మొగ్గ దశలోనే తుడిచి వేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు.అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మినరసింహం, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, డా.దేవేందర్, క్రిష్ణవేణి, దత్తాత్రేయ, వెంకటేశం పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
27 జూన్ 2025


# స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

### దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి దీక్షను ప్రారంభించిన కందారపు మురళి జిల్లా ప్రధాన కార్యదర్శి.



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** :స్విమ్స్ యాజమాన్యం కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలని గత రెండున్నర ఏళ్లుగా అధికారులకు విన్నవించిన పరిష్కారం కానీ నేపథ్యంలో నేడు సిమ్స్ క్యాజువాలిటీ ఎదురుగా కార్మికులు టెంటు వేసి నిరసన దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిరసన దీక్షలో కూర్చున్న ఆ యూనియన్ నాయకులు జి రవి, బి సూరి, బి వెంకటేష్, సుబ్రహ్మణ్యం, పి వెంకటేష్, కోటయ్య, బాలకృష్ణ నాయకులకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పూలమాలవేసి తీసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా కందారపు మురళి, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం మాధవ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. స్విమ్స్ యాజమాన్యం తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేటి నుండి రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని 28వ తేదీ డీసీఎల్ కార్యాలయంలో జరిగే చర్చలు సఫలం కాకపోతే 30వ తేదీ నుండి నిరావధిక సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. స్విమ్స్ లో కొందరిని కాంట్రాక్ట్ కార్మికులుగా మరి కొందరిని కార్పొరేషన్ ఉద్యోగులుగా పరిగణిస్తూ వివక్షత చూపుతున్నారని అన్నారు. అందరినీ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించాలని, మూడో తరగతి ఉద్యోగులందరికీ వేతనాలు పెంచి, వార్డుబాయ్ లకి మాత్రమే వేతనాలు పెంచలేదని దీనికి కారణం. వారి హోదాలో శానిటేషన్ అనే పేరును పేర్కొనడమే కారణమని చెబుతున్నారని అన్నారు. ఇది ఎంతవరకు సమంజసమని తాము ప్రశ్నిస్తే వారం రోజుల్లో సరిదిద్ది వేతనాలు పెంచుతామని ఏడాదికాలంగా చెబుతూనే ఉన్నారని స్విమ్స్ యాజమాన్యం సిఐటియు నేతలతో గత ఏడాది జరిగిన చర్చల్లో రాతపూర్వకంగా రాసి అమలు చేస్తామన్న హామీలు కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. స్విమ్స్ లో కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం ఆణావాయితీ గా మారి పోయిందని సెక్యూరిటీ లో పనిచేస్తున్న కొంతమందిని కార్పొరేషన్లు కొంత మందిని రిలీవర్స్ గా కొంత మందిని పెట్టడం, అదే వివక్షత వార్డుబాయ్ లను కూడా కొంతమందిని రిలీవర్ గాపెట్టడం ఈ విధానం సరైంది కాదని ఒకచోట పనిచేస్తున్న కార్మికులందరినీ శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ లోనే ఉంచాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీస్ ఇచ్చిన 14 రోజుల తర్వాత ఏ క్షణంలోనైనా కార్మికుల సమ్మె చేసే హక్కు ఉన్న స్విమ్స్ ఆసుపత్రికి రోజు వందలాదిమంది పేషెంట్లు వస్తున్నరీత్యా మానవత్వంతో కార్మికులు చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకుందాం అని సమ్మె వారం రోజులు వాయిదా వేయడం జరిగింది. అయినా యాజమాన్యం తన మొండి వైఖరి ప్రదర్శించడం తో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికులు పెట్టిన తొమ్మిది డిమాండ్లను బేషరతు గా అంగీకరించి అమలు చేయాలని లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి యాజమాన్యం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిమ్స్ కార్మికులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం-జిల్లా కలెక్టర్

- మత్తు మానండి.. జీవితాన్ని గెలవండి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్
- సమాజంలో నుంచి డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనం అందరం కృషి చేస్తాం ఎస్పీ హర్షవర్ధన రాజు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** : డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమాల నిర్వహణ భాగంగా ఆర్డీవో కార్యాలయం నుంచి ఎమ్మార్ పల్లి సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ మౌర్య, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్. ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్. రజిని, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సి ముని కృష్ణ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి గారు జూన్ 26వ తేదీన మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి నుంచి విముక్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారని, ఈరోజు పిల్లలందరిని ర్యాలీలో భాగస్వామ్యం చేశామని తెలిపారు. యువత ఈ మధ్యకాలంలో ఎక్కువమంది డ్రగ్స్ బారిన పడుతున్నారని అని అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ లేని సమాజ రహిత జిల్లాగా డ్రగ్స్ రహిత సమాజ ఆంధ్రప్రదేశ్ గా అవ్వాలనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన అని తెలిపారు. మనలో చైతన్యం రావాలి ఎన్నో కుటుంబాలు డ్రగ్స్ బారిన పడి వాళ్ల కుటుంబమే కాకుండా ఇతరుల కుటుంబాలు కూడా డ్రగ్స్ బారిన పడుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం కూడా క్షీణిస్తుందని కావున ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రావాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడి ఇతర నేరాలకు పాల్పడుతూ .. మహిళల మీద కూడా అనేక విధాలుగా నేరాలు పాల్పడుతున్నారని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనమందరము ఉద్యమంలా కృషి చేయాలని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సమాచారాన్ని అందరికీ తెలిసేలా మనమందరము భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. డ్రగ్స్ యొక్క ప్రభావం సమాజం మీద ఏ విధంగా ఉంటుంది సమాజం నుంచి నిర్మూలించేలా ఏ విధంగా కృషి చేయాలనేది పాఠశాల, కళాశాలలో పోలీసు శాఖ, ఇతర శాఖల సమన్వయం తో ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారని తెలిపారు. మనమందరము భాగస్వామ్యం అయి దృఢ సంకల్పం తో డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ అందరి చేత డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రవి మనోహారా చారి, అదనపు కమీషనర్ చరణ్ తేజ రెడ్డి, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


### చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 39 లక్షల 02 వేల 291రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)**: తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 39 లక్షల 02వేల 291 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అనారోగ్య, ఇతర సమస్యల తో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను మంజూరు చేయాలని ఉన్నత అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేసారు కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి వచ్చిన సమస్యలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన సమస్య పరిష్కారానికి మార్గం చూపమని ఆదేశాలు జారీ చేశారు చంద్రగిరి నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు అదేవిధంగా పార్టీలకు అతీతంగా... అభివృద్ధి ధ్యేయంగా.ప్రజా సమస్యలను తీరుస్తున్నామని గ్రామస్థాయి నుండి మండల స్థాయి నాయకు లందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు త్వరితగతిన తీర్చాలని కోరారు రాష్టంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని తిరుపతి రూరల్, రామచంద్రాపురం, చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళ్యం మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

## నేడు ఎమ్మెల్యే గడ్డం వినోద్ పర్యటన



**నేటి సాక్షి,వేమనపల్లి** : వేమనపల్లి మండలంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం పర్యటించనున్నారని మాజీ జెడ్పిటిసి సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉదయం కేజీబీవి ఇంటర్ ఎంఎల్ టి కోర్సు, రూ. 66లక్షలతో అదనపు గదులు నిర్మాణ పనులు, వేమనపల్లి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు అత్యధికంగా పాల్గొనాలని తెలిపారు.

## భూ వివాదం....



**నేటి సాక్షి, జోగులాంబ ప్రతినిధి** : జోగులాంబ గద్వాల జిల్లా కే టి దొడ్డి మండల& గ్రామం చాకలి జములమ్మ అనే రైతుకు సర్వే నెంబర్ 6 లో 10 ఎకరాల వ్యవసాయ భూమి కలదు. ఆ భూమిలో 28 సంవత్సరాల నుండి మామిడి పంట సాగు చేస్తు. ఆ తోటకు సిమెంటు స్తంభాలతో ఇనుప కంచను ఏర్పాటు చేసుకున్నారు. తేదీ 20-6-2025 నాడు జములమ్మ కూలి వారితో ఆ పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా అదే గ్రామస్తుడు పక్క పొలం వ్యక్తి హరిజన్ నరసింహులు అసలు నర్సింహులు అనే వ్యక్తి అక్రమంగా ఆ పొలంలోకి ప్రవేశించి ఆ పొలానికి ఏర్పాటు చేసిన కంచను ధ్వంసం చేస్తుండగా అక్కడే ఉన్న జములమ్మ గారు వెళ్లి మా పొలానికి ఉన్న కంచెను ఎందుకు ద్వంసం చేస్తున్నావు అని అడగగా నానా బూతులు తిడుతూ తన పిడికిలితో బలంగా మూతిపై గుద్దగా ముందు భాగం రెండు పళ్ళు ఊడి రక్త గాయం అయినది. గాయాలతో ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం గద్వాల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించిన అనంతరం 21- 6-2025 నాడు పోలీస్ స్టేషన్కు వెళ్లి దరఖాస్తు ఇచ్చినది ఈ దరఖాస్తు పై SI గారు విచారణ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి దీనికి కారకుడైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్ కి తరలించడం జరిగినది.

## గొల్లపల్లి నూతన ఎస్ఐ గా కృష్ణ సాగర్ రెడ్డి



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : గొల్లపల్లి మండల ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కడెం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చి గొల్లపల్లి మండల నూతన ఎస్సై గా కృష్ణ సాగర్ రెడ్డి గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు శాంతియుతంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా అనుమానంగా ఎవరు కనిపించిన అదే విధంగా నేరాల గురించి తెలిసిన తమకి సమాచారం అందించాలని సూచించారు బాధ్యతలు తీసుకున్న ఎస్సై నీ పోలీస్ సిబ్బంది అభినందించారు.

## మిషన్ భగీరథ పైప్ పనులకు మరమ్మతులు



**నేటి సాక్షి నారాయణపేట జూన్ 26** : ఈనెల 27-06-2025 సాయంత్రం 8:00 గంటల నుండి 29-06-2025 ఉదయం 8:00 గంటల వరకు, మొత్తం 36 గంటలపాటు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కారణం ఏమిటంటే, మన్యంకొండ నుండి నారాయణపేటకు పోయే మార్గంలో మరికల్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పై రెండు చోట్ల లీకేజీలు ఏర్పడిన విషయం. లీకేజీ చెందిన పైపులను తీసి, కొత్త పైపులు అమర్చాల్సిన అవసరం ఉన్నందున నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది. ఈ మరమ్మత్తుల పనుల ప్రభావం వల్ల మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరఫరా అయ్యే క్రింద తెలిపిన ప్రాంతాలకు నీరు అందుబాటులో ఉండదు:దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా ప్రభావిత మండలాలు: దేవరకద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద పాక్షికంగా ప్రభావిత మండలాలు: కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మున్సిపాలిటీలకు: మక్తల్, దేవరకద్ర మరియు నారాయణపేట మొత్తంగా 245 గ్రామాలు మరియు 3మున్సిపాలిటీలు ఈ ప్రభావిత పరిధిలోకి వస్తాయి. కావున ప్రజలందరూ సహకరించగలరు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
13
శుక్రవారం
27 జూన్ 2025

## కంచికోటి పీఠాధిపతి చేతులు మీదుగా ఉచిత బస్సు తాళాలు అందవేత



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** మండలంలోని యాగప్ప రెడ్డి కండ్రిగ సమీపంలో ఉన్న ప్రాణ యోగ ఆశ్రమంలో కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి నాలుగు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆశ్రమం నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని ఏకాగ్రతతో యోగ మెడిటేషన్ చేయడం వలన జ్ఞానం పెంపొందించడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు సహకరిస్తుందని సూచించారు ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ కి అదేవిధంగా బృందానికి తమ ఆశీస్సులు అందజేశారు అనంతరం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎండి సీఈవో సుందర రామన్ సి ఎస్ ఆర్ సహకారంతో తిరుపతికి చెందిన ప్రత్యక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే సంప్రదాయ పాఠశాలకు, ప్రకాశం జిల్లా సీబీఎస్సీ పాఠశాల పొదిలి ఈ రెండు పాఠశాలలకు ఉచితంగా అందించిన బస్సులను కంచి కామకోటి పీఠాధిపతుల చేతుల మీదుగా తాళాలను అందించి ప్రారంభించారు

## అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు

ఎస్ఐ లక్ష్మయ్య.



**నేటి సాక్షి:** అనుమతి పత్రాలు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. గురువారం ఉదయం మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ శివారులోనుండి అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని వస్తూ పోలీస్ వారిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను వదిలి పారిపోయినాడని ట్రాక్టర్ నెం టీయస్ 23 టీ 9820 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవరు పట్టేటి పవన్, యాజమాని పేరు పాతకోటి వెంకన్న ఇద్దరిది ఆలగడప అని అట్టి ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ మరియు యాజమానిపై కేసు నమోదు చేయడం జరిగిందని గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.


## ఇందిరమ్మ ఇళ్లలో అర్హులకు మొండిచేయి
## న్యాయం చేయాలని డిమాండ్




**నేటి సాక్షి, బెజ్జంకి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆశాజనకంగా ప్రారంభ మైనప్పటికీ, కొన్ని చోట్ల అర్హులైన వారికి కూడా ప్రొసీడింగ్‌లు మంజూరు చేయకపోవడం కలవరానికి దారి తీస్తోంది. ఈ తరహా సంఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ని బేగంపేట గ్రామంలో వెలుగుచూసింది. కూనబోయిన నరేష్ అనే యువకుడు ప్రజాపాలన కార్యక్రమం లో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. తరువాత అతని పేరు అర్హుల లిస్టులో చేరింది పంచాయతీ కార్యదర్శి సర్వేకు వచ్చి ఇల్లు మంజూరయ్యిందని చెప్పి, అవసరమైన పత్రాలను కూడా తీసుకెళ్లారు. అయితే ఇప్పటి వరకూ ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వకపోవడంపై బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం,గ్రామంలోని ఇతర అర్హులకు ఇంటి పనులు చకచకా సాగుతున్నాయి. పిల్లర్లు లేస్తున్నాయి, ముగ్గులు వేస్తున్నారు. కానీ నాకు మాత్రం ఎందుకో ప్రొసీడింగ్ ఇవ్వడం లేదు.పంచాయతీ కార్యదర్శిని అడిగితే స్పందించడం లేదు. అధికార పార్టీ నాయకులు మాత్రం నేను బీఆర్ఎస్ వాడిని అయినందుకు ఆపినట్టు మాట్లాడుతున్నారని వాపోయాడు. తనకి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ విషయంపై సంబంధిత అధికారుల నుంచి స్పందన వచ్చే వరకు బాధితుడు ఇల్లు వస్తుందన్న ఆశతో నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, పార్టీ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ న్యాయం జరగాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఆన్ లైన్ లో 'ఇంటి యజమాని పేరు' గల్లంతు

- ఇదో టైపు 'రాజకీయ కుట్ర'.!
- రాజకీయ కుట్రలతోనే తొలగింపు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పంచాయతీ అధికారులు
- చనిపోయిన కార్యదర్శి పాషా పై తప్పుడు అభాండాలు
- అసత్యపు సమాచారం ఇచ్చిన ఎంపీఓ అఫ్జల్ మియా
- పోలీసులకు కూడా ఫిర్యాదు చేసిన బాధితుడు





**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ రికార్డుల ఆన్ లైన్ లో ఇంటి యజమాని పేరు గల్లంతు అయ్యింది. బాధితుడు చుక్క గంగారెడ్డి గురువారం విలేఖరులకు తెలిపిన కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బుగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలో 9-14/8/3 నంబర్ గల ఇల్లు భార్య భర్తల ఇద్దరి పేరున ఉమ్మడి ఆస్థిగా కలదు. తన కుమార్తె వివాహం కోసం ఆ ఇంటి పై ఋణం తీసుకునేందుకు ఇద్దరి పేర్లతో అప్పటి పంచాయతీ కార్యదర్శి నరేందర్ 2023 లో ఓనర్షిప్ సర్టిఫికెట్ కూడా జారీ చేశారు. బ్యాంక్ లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా ఆన్ లైన్ లో కేవలం తన భార్య పేరు ఒక్కటి మాత్రమే ఉండి తన పేరు గల్లంతు అయింది. దీనితో బ్యాంకు అధికారులతో పాటు బాధితుడు చుక్క గంగారెడ్డి అవాక్కయ్యారు. తనకు బ్యాంక్ లోన్ రాకుండా పోవడమే కాకుండా కుమార్తె వివాహం కూడా ఆగిపోయే పరిస్థితి ఏర్పడ్డది. బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగాన్ని బయటకు తీసి ఉన్నతాధికారులకు, న్యాయస్థానాలకు ఫిర్యాదులు చేసినందుకే కుట్రతో తన పేరు తొలగించారని చుక్క గంగారెడ్డి విలేఖరులతో పేర్కొన్నారు.స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కైన అప్పటి పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉద్దేశ్య పూర్వకంగానే తన ఇంటి నంబర్ పై ఆన్ లైన్ రికార్డులలో తన పేరు తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు ఏండ్ల నుండి నరేందర్ దృష్టికి, సంబంధిత పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. ఆన్ లైన్ లో ఇంటి యజమానిగా తన పేరు నమోదు చేయాలని మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియాకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఆయన కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తప్పు చేసిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ ను, కుట్రదారులైన గ్రామ పంచాయతీ పాలకులను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఎంపివో అఫ్జల్ మియా ఉద్దేశ్య పూర్వకంగా ఆర్టీఐ ద్వారా కూడా పొంతన లేని, తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆవేదన చేశారు. ఎప్పుడో పని చేసి బదిలీ పై వెళ్ళిపోయి ఆ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన మహబూబ్ పాషా నే 2019లో మీ పేరు ఆన్ లైన్ లో తొలగించారని తప్పుడు, అసత్యపు సమాచారం ఇచ్చాడని సూచించారు. 2019 లో మహబూబ్ పాషా నే రికార్డులలో నా పేరు తొలగిస్తే 2023 లో ఉన్న పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉమ్మడి అస్థిగా ఇద్దరి పేరున ఓనర్షిప్ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తే ఎంపీవో అఫ్జల్ మియా ముఖం చాటేశారని వివరించారు. తన సమస్య పరిష్కారం కోసం మండల పంచాయతీ అధికారి నుండి జిల్లా పంచాయతీ అధికారి ద్వారా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ హైదరాబాద్ వరకు ప్రతిపాదనలు తీసుకెళ్ళి ఈ సమస్య పరిష్కారం చేయాలని బాధితుడు చుక్క గంగారెడ్డి కోరడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ కమీషనర్ దృష్టికి వెళ్లి రెండు నెలలు గడుస్తున్నా గత రెండు ఏండ్ల నుండి ఈ సమస్య పై బాధితుడు న్యాయ పోరాటం చేస్తున్నా.... అధికారులు పరిష్కారం చేయడం లేదన్నారు. ఆన్ లైన్ లో తన పేరు యధావిధిగా నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక పోలీస్ అధికారులకు సైతం ఇట్టి విషయంపై ఫిర్యాదు చేస్తూ పంచాయతీ కార్యదర్శి నరేందర్ తో పాటు కుట్ర దారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని చుక్క గంగారెడ్డి కోరారు. మండల పంచాయతీ అధికారికి కూడా మరోసారి ఫిర్యాదు చేస్తూ తప్పుడు సమాచారంతో నిందితులను కాపాడడం కోసం చనిపోయిన గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా పై తప్పుడు అబండాలు మోపడం సరికాదని సూచించారు.తప్పు చేసిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ తో పాటు దీని వెనుకాల ఉన్న కుట్ర దారులైన పాలకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేస్తూ, తగిన నష్ట పరిహారం కూడా ఇప్పించాలని ఎంపివో అఫ్జల్ మియా ను కోరినట్లు చుక్క గంగారెడ్డి వివరించారు.లేని పక్షంలో న్యాయస్థానాలను కూడా ఆశ్రయించి ఇలాంటి కుట్రలు మరెక్కడా జరుగకుండా నిందితులకు సరైన కఠిన శిక్ష పడే విధంగా పోరాటం చేస్తూ తనకు జరిగిన అన్యాయం పై, నష్టంపై ధర్మ యుద్ధం కూడా చేస్తానని పేర్కొన్నారు.

# మానవ అక్రమ రవాణా కేసులో నిందితుడైన కానిస్టేబుల్ డిస్మిస్

- నిందితుడిపై మూడు మానవ అక్రమ రవాణా కేసులు నమోదు
- నిందితుడు 2022 సం. నుండి పోలీస్ విధులకు గైర్హాజరు
- విధుల నుండి డిస్మిస్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 26 :** కొమరం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ మానవ అక్రమ రవాణా కేసులో నిందితుడైన కామెరి హరిదాస్ ను పోలీస్ విధుల నుండి డిస్మిస్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. నిందితుడిపై ఇప్పటికి మూడు మానవ అక్రమ రవాణా కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. మొదటి కేసు : 2019 లో తిర్యాని లో ఒక గిరిజన మహిళను మధ్యప్రదేశ్ కు అమ్మిన కేసులో A3 గా ఉన్నాడు, రెండవ కేసు: 2025 లో ఆదివాసి మహిళను ఇద్దరి మధ్యవర్తులతో మధ్యప్రదేశ్ కి అమ్మాడు, ఇట్టి కేసు లో 9 మంది నిందితులలో A5 గా ఉన్నాడు. మూడవ కేసు : తేదీ 11/06/2025 బాధిత మహిళ తండ్రి ఇచ్చిన ఉమెన్ మిస్సింగ్ ఫిర్యాదు ప్రకారం, కేసు నమోదు చేసి ఆధార్ కార్డ్ అప్డేట్ మరియు ఇతర విషయాలలో దర్యాప్తు చేయగా బాధితురాలు మధ్యప్రదేశ్ లో ఉన్నట్లు గుర్తించి అక్కడికి పోలీసు బృందాన్ని పంపగా, బాధిత మహిళ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం నిందితుడి ని గుర్తించగా, ఇట్టి కేసులో మొత్తం నలుగురు నిందితులలో A1 గా ఉన్నాడు. నిందితున్ని తేదీ: 16/06/2025 న ఆసిఫాబాద్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. నిందితుడి వివరాలు కామెరి హరిదాస్ (వయసు:60 సం., తండ్రి: బాబన్న, చిరునామా: న్యూ రాజంపేట ఆసిఫాబాద్) నిందితుడి పోలీస్ సర్వీస్ వివరాలు 1989 పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్, 2019లో తిర్యాని కేసు అనంతరం సస్పెండ్, 2020 లో చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరిక, 2022 నుండి 15/06/2025 వరకు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు. 2022 నుండి పోలీస్ శాఖ విధుల్లో గైర్హాజరు ఉండి, పై మూడు మానవ అక్రమ రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్న కానిస్టేబుల్ హరిదాస్ ను పోలీస్ విధుల నుండి శాశ్వతంగా తొలగించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్.తెలిపారు.

# విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఆంధ్రజ్యోతి విలేఖరుపై దాడి చేసి హత్య ప్రయత్నం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.
- అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్



**నేటి సాక్షి, నర్సంపేట,జూన్ 26:** ములుగు జిల్లా తాడువాయి మండలం ఆంధ్రజ్యోతి పత్రికా విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు. జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్. పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో పత్రిక ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ. ములుగు జిల్లా తాడువాయి మండలం పత్రికా విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం . ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని అవినీతి గురించి పత్రికల్లో ప్రచురించి నందున ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరిపై దాడి చేసి హత్య ప్రయత్నం చేసిన దుండగులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నారని దుయ్యపట్టారు వెంటనే ములుగు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆవేదన వ్యక్తం చేశారు.

# బెజ్జంకిలో యాంటీ డ్రగ్స్ వారోత్సవాలు




**నేటి సాక్షి, బెజ్జంకి:** అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ వారోత్సవాలను పురస్కరించుకొని బెజ్జంకి మండల కేంద్రంలో గురువారం ప్రాథమిక,ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ బి.తిరుపతిరెడ్డి నేతృత్వంలో పాఠశాల విద్యార్థులు,గ్రామ పెద్దలు, యువత ర్యాలీగా గ్రామ వీధుల్లో తిరిగి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో యువత తమ జీవితాలను స్వయంగా నాశనం చేసుకుంటున్నారు.ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాలి. మీ పరిసరాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల రవాణా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు సంగీత, కవిత,డాక్టర్ బాబు,నగరం శ్రీనివాస్,వెంకట్, పిడి కనక రెడ్డి, పాఠశాల విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
27 జూన్ 2025


# బెజ్జంకిలో ఎరువులు, విత్తన దుకాణాల తనిఖీ

- డీలర్లకు సూచనలు -ఎంఏఓ సంతోష్



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి లో మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల సరఫరా, విత్తన విక్రయాల్లో నియమావళి పాటించాలని డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సంతోష్ మాట్లాడుతూ మార్క్ఫెడ్ నుండి వచ్చే యూరియా ఎరువులను రైతులకు పట్టా పాసుబుక్‌లో నమోదు అయిన విస్తీర్ణానికి అనుగుణంగా ఇవ్వాలని,ప్రస్తుత దఫాకు ఎకరానికి ఒక్క బస్తా చొప్పున మాత్రమే సరఫరా చేయాలి అని స్పష్టం చేశారు. పంట కాలం మొత్తం అవసరమయ్యే యూరియాను ఒకేసారి తీసుకెళ్లి నిల్వ చేసుకోవడానికి అనుమతించరాదని హెచ్చరించారు. అలాగే విక్రయదారులకు, రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా ఈ-పాస్ మెషిన్ ద్వారా జరగాలి.డీలర్లు రిజిస్టర్లు సరిగ్గా నింపాలి.రైతులు పత్తి పంటకు ప్రారంభ 45 రోజులు కాంప్లెక్స్ ఎరువులు మాత్రమే వాడాలి, యూరియాను ఇప్పుడే వేయకూడదు.పొలంకి పంటలకు కూడా కాంప్లెక్స్ ఎరువుల వాడకం మేలు చేస్తుంది. మోతాదు మించి యూరియాను వాడితే పురుగులు మరియు రోగాల ఆశించడం వల్ల పెట్టుబడి వ్యయాలు పెరుగుతాయన్నారు. కావున వ్యవసాయ నిపుణుల సలహా మేరకు మాత్రమే ఎరువుల వాడకాన్ని కొనసాగించాలని కోరారు.రైతు సోదరులు పంటకు తగిన సమయంలో తగిన మేరకు మాత్రమే ఎరువులను వాడి అధిక దిగుబడి కోసం జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఇందిరమ్మ ఇండ్లలలో అవకతవకలు
- డాక్టర్ రసమయి బాలకిషన్



**నేటి సాక్షి, మానకొండూరు:** మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్, కరీంనగర్ బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావుతో కలసి గురువారం ఇందిరమ్మ ఇళ్లలో ఇళ్లు రాని,గతంలో ప్రొసిడింగ్స్ వచ్చిన ఇళ్లు రాని లబ్ధిదారులతో కలిసి మహాధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, తెలంగాణలో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ హామీలను ఎట్టి పరిస్థితుల్లో నెరవేర్చదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చినాక రెండు నెలలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదన్నారు. పేదలకు ఇచ్చే ఇంటిలో కూడా అవినీతి తిమింగళాలు జొరబడ్డాయని, పేదలకు ఇందిరమ్మ ఇంటి పథకంలో దళారుల రూపంలో అధికార పార్టీ నేతలు మోపయ్యారని అన్నారు. ఇంటి ఆశచూపి రూ.లక్షలు దండుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయని పేదల దగ్గర స్వయంగా నాయకులు రూ.లక్షలు పోగు చేసుకుంటున్నట్లు ప్రజల్లో బాగా ప్రచారం జరుగుతున్నదని అన్నారు.పేదలకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇండ్లు.. ఇల్లు ఉన్న వారికి, పార్టీ నాయకులకు కేటాయిస్తూ నిజమైన అర్హులకు మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు కావాలంటే అయితే కాంగ్రెస్ కార్యకర్త, లేదా డబ్బులు ముట్ట చెప్పాలని నిజమైన అర్హులకు మాత్రం ఇందిరమ్మ ఇళ్లు దక్కడం లేదని అన్నారు.

# ఫర్టిలైజర్స్ షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు

- భారీగా గడువు తీరిన పురుగుమందుల నిలువలు పట్టివేత.
- రేలకుంట సుధీర్ ఫర్టిలైజర్ పై కేసు నమోదు



**నేటి సాక్షి, నల్లబెల్లి,జూన్ 26:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని రేలకుంట గ్రామంలో శ్రీసుధీర్ ఫెర్టిలైజర్ & పెట్టిసీడ్స్ లో గడువు తీరిన పురుగుమందులు భారీగా నిలువ చేశారన్న విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక నల్లబెల్లి పోలీసులతో కలిసి దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది ఎక్స్పైరీ స్టాక్ ను టాస్క్ ఫోర్స్ సీఐ ప్రవీణ్ సిబ్బంది ఇన్సెక్టిస్ యాక్ట్ ప్రకారం తనిఖీ చేసిపట్టుకున్నారు గడువు తీరిన మందులను ఎరువులను అమ్మకూడదు అని ఎంత చెప్పినా పురుగుమందుల వ్యాపారులు గడువు తీరిన మందులు విరివిగా అమ్ముతున్నారు అక్రమంగా కలిగి ఉన్న 14,95,993 విలువచేసే గడువు ముగిసిన ఎరువులు పురుగుమందులు స్వాధీనం చేసుకున్నారు షాపు యజమాని దేవా సుదీర్ బాబు పై కేసు నమోదు చేశారు తనిఖీ చేసిన మందులను బిల్లు బుక్కులను చూపించాలని తదుపరి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఐ ప్రవీణ్ తెలిపారు స్వాధీనం చేసుకున్న పురుగుమందులు ఎరువులను నిందితుల ను తదుపరి చర్య కోసం నల్లబెల్లి పోలీస్ లకు అప్పగించడం జరిగినది ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ట్రైన్ ఎస్సై తేజ వ్యవసాయ అధికారిని రజిత బన్న.పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆశ, స్వాస యువతే

- జగన్ పాలనలో యువతకు పెద్దపీట వేశారు
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి
- శ్రీకాంత్ రెడ్డి ని రామాపురం మండల చిట్లూరు గ్రామ యువత



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :**వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని కలసి పార్టీకి తోడుగా ఉంటామని స్పష్టం చేసిన రామాపురం మండలం గ్రామ యువత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆశ, స్వాస యువతేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డి గారిపల్లెలోని నివాసంలో శ్రీకాంత్ రెడ్డి ని రామాపురం మండల చిట్లూరు గ్రామ యువత పెద్ద సంఖ్యలో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా వుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజక వర్గంలో శ్రీకాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని యువత గుర్తుకు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో యువత కు జరుగుతున్న అన్యాయంపైన చర్చించారు.ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నేతలు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి పబ్బంగడుపుకుని అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ యువతను మోసగిస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో ఇటీవలనే యువత పోరును చేపట్టి యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతం అయిందని , యువతకు ఎల్లవేళలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి యూత్ అధ్యక్షుడు అయోధ్య పురం కుమార్ రెడ్డి సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి హరినాధరెడ్డి, వైఎస్ఆర్ సిపి పంచాయతీ రాజ్ విభాగపు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, సగినాల శివశంకర్ , గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం లోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత మంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వారు చెప్పే ఆరోగ్య సమస్యలను ఓపిగ్గా విని అందుకు తగిన విధంగా వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి, డెమో అధికారి అశోక్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**నేటిసాక్షి. కొడిమ్యాల :** 26-06-2025 గురువారం సాయంత్రం అందాజా ఐదు గంటల ప్రాంతంలో కొడిమ్యాల గ్రామానికి చెందిన దాసరి వేణు.తండ్రి అయిన దాసరి దేవయ్య , 58 సంవత్సరాలు, పద్మశాలి, కోడిమ్యాల. అను వ్యక్తి గత కొంతకాలంగా పనిచేయడనికి ఆరోగ్యం సహకరించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది కోడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామ శివారులో నరసింహస్వామి టెంపుల్ వద్ద గల మిషన్ భగీరథ ట్యాంకు కి ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడని ఫిర్యాదు ఇవ్వగా ఎస్ ఐ కొడిమ్యాల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంతమంది విద్యార్థుల నమోదు జరిగిందనే వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించిన సమాచారాన్ని జిల్లా విద్యా శాఖాధికారి వాసంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికల గురించి ఇంటర్మీడియట్ విద్యా శాఖ సుపరెండెంట్ చంద్రమౌళి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంత శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో చేరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులాలకు వెళ్లారనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు ఇంకా పెరగాలన్నారు. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులందరికీ యూనిఫామ్స్ అందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ను మూడు వేలు పెంచాలన్నారు. తక్కువ ఎన్ రోల్మెంట్ ఉన్న మండలాల్లో విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో..ఆర్డినేటర్ మహేష్, సీఎంఓ సుదర్శన్ రెడ్డి, ఏఎస్సీ రఘు చంద్ర రావు, వివిధ మండలాల ఎంఈఓ లు, సంక్షేమ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఏపీఎండిసిలో సిఐటియు కార్మిక సంఘాల సమ్మె నోటీస్

**● జూలై 9న,సార్వత్ర సమ్మెకు మద్దతుగా ఏపీఎండిసిలో సిఐటియు కార్మిక సంఘాల సమ్మె నోటీస్!**

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట లో జూలై 9న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె కార్మిక సంఘాల పిలుపుమేరకు, ఏపీఎండిసి సంస్థలో సమ్మె చేయుటకు, ఏపీఎం డిసీ, అవుట్ సోర్స్ ట్రైనీ పోరాట యూనియన్, ఏపీఎండిసి, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు, గురువారం సమ్మె నోటీసు, ఎండి గారికి, సిపిఓ, గోపీనాథ్ ద్వారా గారికి అందజేయడం జరిగినది. బ్రిటిష్ కాలం నుండి, పోరాడే సాధించుకున్న, 29కార్మిక చట్టాలను, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులుగా, మార్చడం, అందులో సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ను నిర్వీర్యం చేస్తాయని, పనిగంటలను, ఎనిమిది గంటలను, 12 గంటలకు పెంచడం, అదన పనికి అదనపు వేతనం ఓటి రద్దు కావడం, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల కోసం, బేరం ఆడే శక్తి కోల్పోవడం , పీఎఫ్, బోనస్, గ్రాడ్యుటీ, నిర్వీర్యం కావడం, మహిళలకు రాత్రి డ్యూటీ అనుమతి ఇవ్వడం, కార్మికుల హక్కుల కోల్పోవడం జరుగుతుందని. మోటార్ ట్రాన్స్పోర్ట్ యాక్ట్‌హాసవరణ ప్రకారం, ప్రమాదంలో చనిపోతే, డ్రైవర్ కి, 10 సంవత్సరాలు జైలు శిక్ష, 10 లక్షలు జరిమానా, చట్టం



తీసుకురావడం అన్యాయం అన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం, కూడా, పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మికుల వ్యతిరేకంగా ఎనిమిది గంటల పనిని, 10 గంటల క్యాబినెట పెంచుతూ ఆమోదించడం. కార్మికులను, ఉద్యోగులను, బానిసలుగా మార్చే చట్టాలను రద్దు చేయాలని, పాత చట్టాల కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. స్థానికంగా, దీర్ఘకాలికంగా, పెండింగ్ లో ఉన్న ఏపీఎండిసీ కార్మిక సమస్యలను కూడా పరిష్కరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, ఏపీఎండిసి అవుట్ సోర్స్ ట్రైనీ పోరాట యూనియన్, ప్రధాన కార్యదర్శి, ఆర్ వెంకటేష్, కో కన్వీనర్, అరుణావతి, ధనలక్ష్మి, గునిపాట మనీ, హరిబాబు, రాజారెడ్డి , శివ ప్రసాదు, గంగా ప్రసాదు, శేషు, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ప్రధాన కార్యదర్శి, ఎం. శ్రీనివాసులు, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్.వీ.ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమి కొట్టాల్సిన భాధ్యత మనందరిపై వుందని మత్తు పదార్థాలకు యువత దూరంగా





వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరి కట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిడబ్ల్యూఎంసి కమిషనర్ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్, ఆచార్య రవికుమార్, అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, విద్యార్థులు

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజానికి కలిగే అనర్థాలను గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీస్, తదితర ప్రభుత్వ శాఖలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి కేడేట్లతో నక్కలగుట్ట నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అదాలత్ సర్కిల్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం మాదక ద్రవ్యాల దుర్వినియోగం ఇంతగా లేదన్నారు. సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్విని యోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజాభివృద్ధికి ఉపయోగపడే ఒక డాక్టర్, ఇంజనీర్, క్రికెటర్, అధికారులను కోల్పోతామని, అందుకే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, వారి అలవాట్లను గమనించాలన్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని,



ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు, లక్ష్యాలు తెలు స్తాయని ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్ల యితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లి దండ్రులతోనే సమాజంలో మార్పుకు పునాది వేయగలుగుతామన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఎంతో ముఖ్యమైనది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వారం రోజులపాటు మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా వివిధ కార్యక్రమాలను విజయ వంతంగా వివిధ శాఖల సహకారంతో నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఒక్కసారి వాటికి అలవాటు పడితే మహమ్మారిలా మారుతుందన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, వాటికి దూరంగా ఉంటామని విద్యార్థులు, యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లాలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ చేసిన దరఖాస్తులు, ఎన్ని నోటీసులు ఇచ్చారనే అంశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి వాటి పరిష్కారానికి సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవో లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జాతీయ రహదారుల శాఖ అధికారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# చత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ కుమార్ పెల్లి లోని న్యూ లయోలా హై స్కూల్ లో చత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది, కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్ సాహు మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో తొలిసారి రిజర్వేషన్లు సృష్టించిన మహాను భావుడు సాహు మహారాజని తన కొలహపూర్ సంస్థానంలో సామాజిక సంస్కరణలకు నాంది పలికి స్త్రీ విద్య ప్రోత్సాహానికి హాస్టల్ తో కూడిన విద్యాలయాలను ఏర్పాటు చేశారని, అంటరానితనాన్ని రూపు మాపేందుకు దళితులతో కలిసి భోజనాలు చేయడం వారికి ఆర్థిక సహాయం చేస్తూ వ్యాపారాలు చేసే విధంగా వెసులుబాటు అవకాశాలు కల్పించి బ్రాహ్మణ ఇతరులకు తన సంస్థానంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ సృష్టించి విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో అవకాశాలు కల్పించిన గొప్ప దార్శనికుడు చత్రపతి సాహు మహారాజ్ అని వారి చరిత్ర అందరికీ స్ఫూర్తి దాయకమని వారికి భారత రత్నతో సత్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ జూన్ 26 :** ఈరోజు కాగజ్నగర్ పట్టణంలో ఇర్ఫాన్ నగర్ కాలనీలో గత 16 సంవత్సరాల నుండి హజరత్ కాజా మొనద్దీన్ గారి ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం పడుతుంది కాగజ్నగర్ ప్రజలు తమ మొక్కలను తీసుకుంటారు హైదరాబాద్ మరియు బొంబాయి కర్ణాటక నుండి కూడా భక్తులు వచ్చి తమ మొక్కలను పూర్తి చేసుకుంటారు ప్రత్యేకంగా జికర్ మరియు దువా ప్రత్యేకంగా ఉంటది. అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు

# రోడ్డు బాగు చేయండి సార్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 26 :** చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామం నుండి కేతిని వరకు గత ఆరు నెలల క్రితం ఎమ్మెల్సీ దండే విఠల్ అనుచరులు నాసిరకంగా మట్టి వేసి, తూతూ మంత్రంగా పనులు పూర్తి చేసి, ఎమ్మెల్సీ అనుచరులు కేవలం ధనార్జనే ధ్యేయంగా, ప్రజాధనం వృదా చేసి వారి అనుచరులు డబ్బులు దండుకుంటున్నారు అని ఆయా గ్రామాల ప్రజలు,యువకులు ఆరోపించారు ఎమ్మెల్సీ గానీ, ఎమ్మెల్యే గానీ ఎప్పుడైనా ఈ రోడ్డు నీ వర్షాకాలంలో పరిశీలించారా ఈ ప్రాంత ప్రజలను పడుతున్న బాధల వాళ్లకు తెలియడం లేదా అని ప్రశ్నించారు. మన నియోజకవర్గ ఎమ్మెల్యే గ్రామాల్లో తిరగకుండా వాస్తవ పరిస్థితులను చూడకుండా కేవలం హైదరాబాద్కి పరిమితమై టివి డీబేట్ లో మాట్లాడటం తప్ప, నియోజకవర్గంలో ఉండటం లేదు, ఎలక్షన్స్ అప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెస్తాం అని మాయా మాటలు చెప్పి, ఇప్పుడు తప్పించుకొని తిరుగుతున్నాడు అని ఆరోపించారు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతకాకపోతే మేమే సంబంధిత అధికారులు చూట్టూ తిరిగి, లేకపోతే ఆయా గ్రామాల ప్రజలందరం కలిసి చందాలు వేసుకుని రోడ్డు మరమ్మతులు చేసుకుంటాం అని తెలిపారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరు నాయకులు కూడా ప్రజల గురించి, ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదు అని ఆరోపించారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
27 జూన్ 2025


# ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో స్పష్టత ఇవ్వాలి

- ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది.
- విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల: నియోజకవర్గంలో గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో స్పష్టత ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే ఆ పార్టీలో ఉన్నారో ఆ దేవుడికే తెలియదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఎద్దేవా చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గద్వాల నియోజకవర్గంలో ప్రజల ఓట్ల చేత ఎన్నుకోబడిన స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వర్గ పోరుతో పోటీపడి నడిగడ్డ అభివృద్ధిని మరిచిపోయారని వర్గపోరు మానుకొని ముందు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు. నిన్న గద్వాలలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలోని గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీ నాయకుడిగా హాజరయ్యారో తెలపాలని ప్రశ్నించారు. మీ ఇంటి దగ్గర కాంగ్రెస్ పెద్దల ఫోటోలు కట్టుకుని సమావేశంలో పాల్గొన్న మీరు గతంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలలో నా అనుమతి లేకుండా నా ఫోటోను వాడారని గద్వాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని మరిచారా అని ప్రశ్నించారు.టిఆర్ఎస్ పార్టీపై గెలిచి అభివృద్ధి కోసం వెళ్తున్నానని చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేసే కుట్రలు బహిరంగంగా కనిపిస్తున్నాయని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే రాత్రి ఎక్కడ ఉంటారో పగలు ఎక్కడ ఉంటారు దేవుడికే తెలియని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.గద్వాల ప్రజలు ఎమ్మెల్యే భూటాకాన్ని తెలుసుకోవాలని మీరు కాకుండా వేరే బహుజన నాయకుడు ఈ రకంగా చేస్తే మాత్రం అనేక రకాలుగా రాళ్లు విసురుతారని, ఇలాంటి నాయకుల వ్యవహార తీరుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. ఇలాంటి నాయకులకు ఏ పార్టీ వత్తాసు పలికినా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అభివృద్ధి సంక్షేమమని అనేక రకాలుగా బూటకానికి తెరలేపి, నియోజకవర్గం ప్రజలను మోసానికి గురి చేస్తూ, ఎవరికి కూడా నిజమైన పేదలకు సంక్షేమ ఫలాలు అందానీయకుండా స్థానిక ఎమ్మెల్యే కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి మీ పాలనలో నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చూపెట్టాలని, మీ రాజకీయ స్వలాభం కోసం నియోజకవర్గంలో ఉన్న ప్రజలను మోసం చేసే కపట నాటకాలను మానుకోవాలని, లేనియెడల వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మీరు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా బహిరంగంగా తేల్చి చెప్పాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యం లో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు తిమ్మప్ప, చిన్న రాముడు, వెంకటేష్, ఆశన్న, గోపాల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దావన్వెల్లి అభివృద్ధికి ప్రత్యేక నిధులు

జిల్లా గిరిజన సంక్షేమాధికారి రాజ్కుమార్

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం దావన్పెల్లి గిరిజన గ్రామాన్ని కేంద్రగిరిజన మంత్రిత్వ శాఖ పిఎం దర్తి పథకంలో చేర్చించిందని దాంతో గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు రానున్నాయని జగిత్యాల గిరిజన సంక్షేమాశాఖ అధికారి కె. రాజ్కుమార్ తెలిపారు. రాయికల్ మండలం గిరిజన గ్రామమైన దావన్పెల్లికి జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు గురువారం తరలివెళ్లారు. స్థానిక గ్రాపంచాయతీ వద్ద గ్రాసభ ఏర్పాటు చేసారు. కేంద్ర పథకాలు, నిధుల వినియోగం, తదితర శాఖాల పట్ల ప్రజలకు ఆవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, బ్యాంకింగ్, విద్యుత్ తదితర రంగాలలో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు అధికారులు గ్రామస్తుల నుండి అడిగి తెలుసు కున్నారు. రోడ్లు, నీటి వసతి, ఇండ్లు, తదితర ఆంశాలపై ఆవగహన కల్పించారు. ఈ సభలో డిఎఫ్ఓ రవిప్రసాద్, జిల్లా పశు వైద్యాధికారి వేణు గోపాల్, ఎలక్ట్రీసిటీ ఎస్ఇ సాలియా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, ఎల్డిఎం రాంకుమార్, తహసీల్దార్ నాగారజున, ఎంపిడిఓ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



# తేజేశ్వర్ హత్య కేసు కీలక విషయాలు వెల్లడించిన ఎస్పి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంచలనంగా మారిన గద్వాల సర్వేయర్ హత్య కేసు విచారణ ముగిసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించారు. హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన బ్యాంకు మేనేజర్ తిరుమలరావు కు కర్నూల్ కు చెందిన ఇదే బ్యాంకులో స్వీపర్ గా పనిచేస్తున్న సుజాతతో అక్రమ సంబంధం ఉండేదని, ఆ తర్వాత సుజాత కూతురు ఐశ్వర్యతో కూడా వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వస్తున్న సందర్భంలో ఐశ్వర్యకు గద్వాలకు చెందిన తేజేశ్వర్ తో కు పెళ్లి ఫిక్స్ అయ్యింది. దీంతో చేజేశ్వర్ ను చంపేందుకు పెళ్లి నిశ్చయం జరిగినప్పటి నుంచి స్కెచ్ వేశాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు. తేజేశ్వర్ ను ఎలాగైనా హతమారిస్తే ఐశ్వర్యతో తన వివాహేతర సంబంధం కొనసాగించ వచ్చునని బ్యాంకు మేనేజర్ తిరుమల్ రావు ప్లాన్ వేసుకున్నాడు. ఈ క్రమంలో ఐశ్వర్యకు పెళ్లి అయిన నెలకి తన భర్తను హతమార్చడానికి ప్లాన్ వేసింది. దీంతో బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఐశ్వర్య ఇద్దరు కలిసి జీవించాలని సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తేజేశ్వర్ ను హతమార్చేందుకు తన వద్దకు బ్యాంకు లోన్ కోసం వచ్చిన వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు. అనంతరం తేజేశ్వర్ పై దాడి చేసేందుకు సుఫారీ గ్యాంగ్ ప్రయత్నించినప్పటికీ కుదరకపోవడంతో పొలం సర్వే చేయాలని తేజేశ్వర్ ను ఒక కారులో తీసుకొని వెళుతున్న సందర్భంలో డ్రైవర్ పక్కన కూర్చున్న తేజశ్వర్ ను వెనక సీట్లో కూర్చున్న వ్యక్తులు కతితో దాడి చేసి చంపారు.అనంతరం రక్తపు మరకలు అంటుకున్న తమ బట్టలు విప్పేసి కాలువలో పడేశారు. ప్లాన్ ప్రకారం ముందుగానే తెచ్చుకున్న కొత్త బట్టలు వేసుకున్నారు. తేజేశ్వర్ ను హతమార్చిన తర్వాత లడక్ ట్రిప్ వెళ్లేందుకు ఇద్దరు ప్లాన్ వేసుకున్నారని, ప్రస్తుతం బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఐశ్వర్యతో పాటు సుఫారి గ్యాంగ్ సభ్యులతో కలిసి మొత్తం ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. అలాగే హత్యకు ఉపయోగించిన కారు, కొడవళ్ళు 2, కత్తి, 10 మొబైల్స్, జిపిఎస్ పరికరంతో పాటు 1,20,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులను మహబూబ్ నగర్ జైలుకు తరలించినట్లు ఎస్పీ టి.శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# జులై 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 26 :** జులై 9న జరిగే దేశవ్యాప్త సారవార్ధిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేష్ కోరారు. గురువారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు గత ఆరు నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం నాలుగు కోళ్లను విభజిస్తూ నలభై కోళ్లను తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 20 కోట్ల కార్మికులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామన్న మాట ఆమె ఇచ్చి 8 నెలలు గడుస్తున్న కార్మికులకు ఇచ్చినటువంటి హామీ నెరవేరలేదని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా పవన నిర్మాణ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పిస్తామని నేటికీ నెరవేరాలేదన్నారు. పత్రిలో కాంటాక్ట్స్ కింద పని చేస్తున్న కార్మికులకు నీటి వరకు ఏడు నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని వెంకటేష్ విమర్శించారు. కావున జులై వచ్చే నెల 9న జరగబోయే సారవధిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కార్మికులు కురుమూర్తి, ఆనంద్, హనుమంతు మన్యం, బాలప్ప రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# పరామర్శించిన పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 26 :** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రుల శ్యామల్ గారి తండ్రిగారైన ఏర్పుల బుచ్చన్న (డానియల్) గారు స్వర్గస్తులైనారు, అలాగే పెద్ద చింతకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు గదుమలి కృష్ణయ్య గారి తండ్రిగారైన గదుమల్లి వెంకటన్న గారు మరణించడం జరిగినది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి గారు వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని భరోసానివ్వడం జరిగినది. వీరి వెంట స్థానిక నాయకులు జయసింహారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాసన్న,బుచ్చన్న ,రాఘవేందర్, హరీష్ కుమార్, పోలెమోని రామకృష్ణ, పీ రఘు, రామకృష్ణారెడ్డి, మల్లారెడ్డి, బోయ వెంకటేష్, సద్దాం, వెంకటేష్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

# పేట ఎక్సైజ్ సూపర్డెంట్ గా ఎం.సుధాకర్



**నేటి సాక్షి నారాయణపేట, జూన్ 26 :** నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారిని, నూతనంగా వచ్చిన ఎక్సైజ్ సూపర్డెంట్ సుధాకర్ ఎస్పీ గారికి పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ గారు నూతనంగా వచ్చిన ఎక్సైజ్ సూపర్డెంట్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్సైజ్ సూపర్డెంట్ తో పాటు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ ఉన్నారు.

# జన్మదిన కానుకలుగా మొక్కలు

తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 26 :** నారాయణపేట తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి తన కుమారుడు గురుచరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం వలే ఆనవాయితీగా పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రాథమిక మరియు ప్రాథమిక పాఠశాల జాజాపూర్ పాఠశాలలో మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కలే జీవానికి ప్రాణాధారమని వాటిని పెంచితేనే మనుగడ స్థిరంగా కొనసాగుతుందని తెలిపారు.తన కుమారుని జన్మదిన సందర్భంగా గత దశాబ్ద కాలంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, పద్మజ ఉపాధ్యాయులు మధు, భాను ప్రకాష్ విజయ, లక్ష్మణ్, నిర్మల శశిరేఖ శ్రీదేవి మంగళ ప్రతాప్ నరసింహ, విశ్వనాథరెడ్డి, బాలకృష్ణ, గీత,రజిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుని కలిసిన పేట ఎమ్మెల్యే



**నేటిసాక్షి,నారాయణపేట, జూన్ 26 :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి గారిని కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించిన నారాయణపేట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి కలిసి సమస్యలను వివరించారు.






# ‘ఫేక్’ ముఠా ‘షేక్’!




## సంచలనం సృష్టించిన ‘నేటి సాక్షి’ కథనం

## ప్రసంశలు కురిపించిన ‘అంకిత భావం’ కలిగిన పాత్రికేయులు

## ‘ఫేక్ న్యూస్ ముఠా’ కథనంపై ఆరా తీసిన ప్రముఖులు

## డిపార్ట్మెంట్ లోనూ చర్చ.. రాజకీయ రంగంలో గుసగుసలు

## ఇలాంటి ‘ఫేక్ న్యూస్ ముఠా’ బాధితుల కళ్లలో మెరుపులు

# ‘ఫేక్ న్యూస్ ముఠా’ రహస్య సమావేశం?

(నేటి సాక్షి, ప్రత్యేక బృందం)

“తాను సచ్చిందే గాక.. ఇంకొకన్ని పక్కలో వేసుకుని సచ్చిందన్న చందంగా..” ఓ ‘ఫేక్ న్యూస్–క్రియేట్ ముఠా’ ఒకటి తాను ప్రచురించకున్నా.. ప్రచురించినట్టుగా ఓ వార్తను క్రియేట్ చేసి ‘నేటి సాక్షి’ దినపత్రికను బలిపశువును చేయబోయింది.! ‘నేటి సాక్షి’ని ఇరికించబోయి.. తానే ఇరుక్కుని.. ఇప్పుడు ఈ ‘ఉచ్చు’ నుంచి బయటపడడం ఎలాని ‘రహస్య ప్రదేశంలో సీరియస్‌గా మంతనాలు చేస్తున్నట్టుగా బాధితులు చర్చించుకుంటున్నారు. కలకలం రేపిన ఈ ఉదంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాసిన ‘ఫేక్ న్యూస్ ముఠా’ కథనం గురువారం సంచలనమే సృష్టించింది.! ఈ ముఠా చేసిన ‘బ్లాక్ మెయిల్’ అక్రమాలకు బలైన బాధితులు ‘నేటి సాక్షి’ కథనాన్ని చదివి తామెలా బాధించబడ్డారో గుర్తుచేసుకున్నట్టు సమాచారం. పలువురు బాధితులే కాదు.. ప్రముఖ రాజకీయ నాయకులు.. వ్యాపారులు.. అధికారులు.. ‘నేటి సాక్షి’లో వచ్చిన కథనాన్ని ‘సోషల్ మీడియాలో’ షేర్ చేసినట్టు తెలుస్తోంది. దీంతో ‘ఈ ముఠా’ రహస్య ప్రాంతంలో బైఠాయించి తర్వాత జరిగే పరిణామాలపై చర్చిస్తుట్టుగా పలువురు అడ్డాల వద్ద చర్చించుకుంటున్నట్టు వినిపించింది. ఈ క్రమంలోనే ‘పోలీసు డిపార్ట్‌మెంట్’లోనూ ‘నేటి సాక్షి’లో వచ్చిన కథనం చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. బ్లాక్ మెయిలర్‌లు కొందరు ‘పాత్రికేయ ముసుగు’లో అక్రమాలకు పాల్పడుతున్న విషయం ఇదివరకే పోలీసుల దృష్టికి వచ్చినట్టు వినిపించింది. నిఘా వర్గాలు సైతం ఉన్నతాధికారులకు.. ఇదివరకు ఇలాంటి ‘ఫేక్ న్యూస్’ బాధితులు.. క్రియేటర్ల గురించి నిఘా వర్గాలు ఆరా తీసి తగు నివేదిక సమాచారం



కూడా రెడీగా ఉంచుకున్నట్టు తెలియవచ్చింది. కలకలం సృష్టించిన ఈ కథనం వల్ల స్పందించిన సోషల్ మీడియా అదును కోసం వేచి చూస్తున్నట్టు సమాచారం. చినికి చినికి గాలి వానగా మారేట్టు ఉన్న ఈ ‘ఫేక్ న్యూస్’ ముఠా ఉదంతాన్ని వీలైనంత తొందరగా క్లోజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. అంకిత భావంతో ఒక ప్యాషన్‌గా పాత్రికేయ వృత్తిలో నిబద్ధతతో పని చేస్తున్న వారంతా ‘నేటి సాక్షి’ దినపత్రికకు అండగా నిలిచి ‘ఫేక్ న్యూస్’ ముఠా అంతు చూసేందుకు కంకణబద్ధులయ్యారు. నిజమైన జర్నలిజాన్ని బతికించేందుకు వారు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.